

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 298, | పేజీలు -12 | బుధవారం - 03 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్నా...

### 7.8 శాతం వృద్ధి సాధించాం: మోదీ

ఆర్థిక స్వార్థంతో ప్రపంచ దేశాలు సతమతం

భారత్ మాత్రం 7.8 శాతం జీడీపీ వృద్ధి సాధించిందన్న ప్రధాని

భారత్‌పై ప్రపంచానికి నమ్మకం పెరిగిందన్న మోదీ

మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ఖాయమని ధీమా



ఢిల్లీ: ప్రపంచంలోని అనేక దేశాలు 'ఆర్థిక స్వార్థం' కారణంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటుంటే, భారత్ మాత్రం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతం జీడీపీ వృద్ధి రేటును నమోదు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన మిగతా.. 2లో

## 'మీకు కన్నడ తెలుసా?'.. కర్ణాటక సీఎం ప్రశ్నకు రాష్ట్రపతి ఆసక్తికర సమాధానం!



కన్నడ భాషను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తానన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మైసూరులో ఏఐఐఎస్‌హెచ్ వజ్రోత్సవాల్లో ఆసక్తికర ఘటన

## అమరావతిలో ఐటీకి కొత్త జోష్..

### 50 ఎకరాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్



అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు శ్రీకారం

50 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

ప్రాజెక్టులో భాగస్వామిగా అంతర్జాతీయ టెక్ దిగ్గజం ఐబీఎం

# బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్...

### షాకులిచ్చిన కవితకే బిగ్ షాక్!

- ★ బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్... కేసీఆర్ సంచలన నిర్ణయం
- ★ కవితను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేసిన బీఆర్ఎస్
- ★ కవిత తీరు పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉందని పేర్కొన్న బీఆర్ఎస్
- ★ తక్షణమే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడి



హైదరాబాద్: గీత దాటితే బహిష్కరణలే తప్ప మరొకటి ఉండని పార్టీ.. అనూహ్య నిర్ణయం తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందన్న సంచలన అభియోగం మీద గులాబీ అధినేత కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే.. గతంలో పార్టీ తీసుకున్న చర్యల దృష్ట్యా కవిత బహిష్కరణ తప్పదంటూ ఈ ఉదయం నుంచి జోరుగా ఊహాగానాలు వినిపించాయి. అలాంటప్పుడు సస్పెన్షన్ వేటుతోనే ఎందుకు సరిపెట్టాల్సి వచ్చింది?..

టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారినా సరే క్రమశిక్షణ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ వచ్చింది. విచారణలు, నోటీసులు, షోకాజ్‌ల్లాంటివేం లేకుండా నేరుగా కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ నుంచి సాగనంపుతూ వచ్చింది. గతంలో.. గాదె ఇన్నయ్య, విజయశాంతి, ఆలె నరేంద్ర, ఎమ్మెల్సీ భూపతి రెడ్డిపైనా బహిష్కరణ వేటే వేసింది. 2021లో ఈటల రాజేందర్‌పైనా నేరుగా బహిష్కరణ అస్త్రం ప్రయోగించింది. అలాంటిది గత 12 ఏళ్లుగా పార్టీలో మూలనపడిన క్రమశిక్షణ కమిటీని తెర మీదకు తెచ్చి మరీ.. కవితను సస్పెండ్ చేయడం ఆశ్చర్యానికి కలిగిస్తోంది. కిందటి ఏడాది ఆగస్టులో.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలుకు మిగతా.. 2లో

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీఆర్ఎస్ పార్టీ షాక్ ఇచ్చింది. ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రకటన విడుదల చేసింది. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌లపై కవిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన కార్యదర్శులు సోమా భరత్ కుమార్, టి. రవీందర్ రావు పేర్ల మీద ప్రకటన వెలువడింది. "పార్టీ ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నందున పార్టీ అధిష్ఠానం ఈ విషయాలను తీవ్రంగా పరిగణిస్తోంది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారు కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు" అని బీఆర్ఎస్ తన ప్రకటనలో పేర్కొంది.




## కేసీఆర్, హరీశ్ రావులకు ఊరటనిచ్చిన హైకోర్టు

- కాళేశ్వరం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు
- కేసీఆర్, హరీశ్ పిటిషన్లపై విచారణ అక్టోబర్ 7కి వాయిదా
- అప్పటి వరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశం

## కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్న కవిత!.. సర్వత్ర ఉత్కంఠ



బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్సీ కవిత

ఎమ్మెల్సీ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసే యోచన

సొంతంగా కొత్త రాజకీయ పార్టీ పెట్టనున్నట్లు ప్రచారం



## రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

- 2021 నాటి రాజ్‌భవన్ ముట్టడి కేసులో కీలక పరిణామం
- వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ హైకోర్టు ఆదేశాలు
- కేసు కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించిన రేవంత్
- కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఉన్నత న్యాయస్థానం సూచన
- తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా

# టీడీపీకి ఆ ధైర్యం లేదు

నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన మాజీ సీఎం జగన్

ఓటర్ల స్వేచ్ఛను చంద్రబాబు హరించారంటూ ప్లకార్డులు ప్రదర్శించిన స్థానికులు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం




అమరావతి: కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలకు పాల్పడుతూ, ప్రజల ఓటు హక్కును కూడా కాలరాస్తున్నారని ఆయన మండిపడ్డారు. కడప జిల్లా నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన సందర్భంగా మిగతా.. 2లో



## కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ

- ఢిల్లీకి చేరిన కాళేశ్వరం వ్యవహారం
- ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు కోరిన రాష్ట్ర ప్రభుత్వం
- కేంద్ర, రాష్ట్ర శాఖల ప్రమేయంపై సమగ్ర దర్యాప్తు జరపాలని విన్నపం

## దేవుడు రాజశేఖర్ రెడ్డి గారిని గొప్పగా వాడుకున్నారు: షర్మిల

వైఎస్ఆర్ 16వ వర్ధంతి .. నివాళులు అర్పించిన కుమార్తె షర్మిల



ప్రజల గుండెల్లో నాన్న ఇప్పటికీ బతికే ఉన్నారని భావోద్వేగ వ్యాఖ్యలు

దేవుడి పటాల పక్కన వైఎస్ఆర్ ఫొటో పెట్టి పూజలు చేస్తున్నారని వెల్లడి

## వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం... మరింత బలపడే అవకాశం

ఒడిశా మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా పయనించే అవకాశం



ఉత్తరాంధ్ర జిల్లాల్లో నేడు మోస్తరు నుంచి భారీ వర్షాల అంచనా

సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు సూచన

## దేశంలోనే తొలిసారిగా...

# సీకే దిన్నె పాఠశాలలో స్మార్ట్ కిచెన్ ప్రారంభం

- రూ.2 కోట్ల వ్యయంతో 136 పాఠశాలలకు నాణ్యమైన భోజనం
- డిసెంబర్ నాటికి జిల్లాల్లో 33 కిచెన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడి
- పనితీరును బట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్న మంత్రి
- విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న లోకేశ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో సరికొత్త శకం మొదలైంది. దేశంలోనే తొలిసారిగా కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గంలోని సీకే దిన్నె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పూర్తి సౌరశక్తితో పనిచేసే 'సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్'ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన మిగతా.. 2లో

## భారత్‌లో తయారైన అతి చిన్న చిప్..

### ప్రపంచంలో అతిపెద్ద మార్పు తేవడం ఖాయం: ప్రధాని మోదీ



భారత్‌లో తయారైన చిప్ ప్రపంచంలో పెను మార్పులు తెస్తుందన్న ప్రధాని

సెమీకండక్టర్ రంగంలోకి ఆలస్యంగా అడుగుపెట్టినా మమ్మల్ని ఎవరూ ఆపలేరని వ్యాఖ్య

21వ శతాబ్దంలో సెమీకండక్టర్లే అసలైన శక్తి అని పేర్కొన్న మోదీ

### వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం...
## మరింత బలపడే అవకాశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాయువ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం రానున్న 24 గంటల్లో అదే ప్రాంతంలో మరింత బలపడనుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ తదుపరి 24 గంటల్లో ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ ఒడిశా మీదుగా ప్రయాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని కారణంగా సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, తీరం వెంబడి గాలుల తీవ్రత కూడా పెరగవచ్చని తెలిపారు. ఈ అల్పపీడనం ప్రభావంతో ఇవాళ ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం నుంచి ఏలూరు జిల్లా వరకు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అధికారులు వెల్లడించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురిసే సూచనలున్నాయి. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడవచ్చని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో అధికారులు మత్స్యకారులకు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే ప్రమాదం ఉన్నందున ఎవరూ వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. అదేవిధంగా, నదులు, వాగుల సమీపంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

## కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ప్రాజెక్టుపై సీబీఐతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం కేంద్ర హోం శాఖకు అధికారికంగా లేఖ రాసింది. కాళేశ్వరంపై నియమించిన జ్యుడీషియల్ కమిషన్ సమర్పించిన నివేదికను ఆధారం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ వ్యవహారం ఇప్పుడు ఢిల్లీకి చేరినట్లయింది. కాళేశ్వరం కమిషన్ తన నివేదికలో పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా మేడిగడ్డ బ్యారేజ్ పనులకు చెల్లించిన బిల్లులు, ఆ నిధులు చివరికి ఎవరెవరికి చేరాయన్న దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. అంతేకాకుండా, కాళేశ్వరం ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాత్రపైన కూడా విచారణ జరపాలని కమిషన్ సిఫారసు చేసింది. ఈ ప్రాజెక్టులో కేంద్ర, రాష్ట్రాలకు చెందిన అనేక శాఖల ప్రమేయం ఉన్నందున, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపిస్తేనే పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్ర హోం శాఖ ఆమోదిస్తే, కాళేశ్వరం బ్యారేజీలపై సీబీఐ దర్యాప్తు మొదలవుతుంది. ఈ పరిణామంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. సీబీఐ దర్యాప్తు విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్న కవిత!.. సర్వత్ర ఉత్కంఠ

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో, కవిత సంచలన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు, తన ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని ఆమె దాదాపుగా నిర్ణయించుకున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ తనపై అనర్హత వేటు వేయాలని ఫిర్యాదు చేయకముందే, తానే స్వయంగా ఎమ్మెల్సీ పదవిని వదులుకోవాలని కవిత యోచిస్తున్నారని ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. పార్టీతో అన్ని సంబంధాలను పూర్తిగా తెంచుకోవాలనే ఉద్దేశంతోనే ఆమె ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. సస్పెన్షన్ అనంతరం కవిత తన ముఖ్య అనుచరులతో విస్తృతంగా చర్చలు జరిపిన కవిత, ఈ మేరకు ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇంతటితో ఆగకుండా, త్వరలోనే సొంతంగా కొత్త రాజకీయ పార్టీని ప్రకటించే యోచనలో కవిత ఉన్నట్లు ఆమె అనుచరులు బలంగా చెబుతున్నారు. దీనిపై పూర్తి స్పష్టత ఇచ్చేందుకు ఆమె రేపు మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. కవిత ఎలాంటి ప్రకటన చేయనున్నారనే ఉత్కంఠ సర్వత్ర నెలకొంది.

# ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్నా...

మొదటి పేజి తరువాయి

మంగళవారం జరిగిన 'సెమికాన్ 2025' సదస్సులో ఆయన మాట్లాడుతూ, ప్రపంచ అనిశ్చితిలో ఉన్నప్పటికీ భారత్ ఆర్థికంగా బలంగా నిలబడిందని అన్నారు. భారత్ ఇప్పుడు కేవలం బ్యాకెండ్ కార్యకలాపాలకు పరిమితం కాకుండా, సెమీకండక్టర్ల రూపకల్పన, తయారీ, ప్యాకేజింగ్ వరకు పూర్తిస్థాయి సామర్థ్యం గల దేశంగా ఎదుగుతోందని ప్రధాని మోదీ వివరించారు. "భారత్‌పై ప్రపంచానికి నమ్మకం ఉంది. అందుకే సెమీకండక్టర్ల భవిష్యత్తును ఇక్కడ నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాయి" అని మోదీ అన్నారు. అమెరికా వంటి దేశాలు అనుసరిస్తున్న టారిఫ్ విధానాల వల్ల ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ సదస్సులో కూడా సభ్య దేశాలు ఏకపక్ష ఆర్థిక చర్యలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేశాయి. ఈ సదస్సులో మోదీతో పాటు చైనా, రష్యా అధ్యక్షులు కూడా పాల్గొన్నారు. సెమీకండక్టర్ రంగంలో దేశానికి అత్యంత ప్రాధాన్యత ఉందని, అందుకే ప్రభుత్వం 'ఫైల్ నుంచి ఫ్యాక్టరీకి' వచ్చే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తోందని మోదీ తెలిపారు. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులన్నింటికీ ఒకే చోట లభించేలా 'నేషనల్ సింగిల్ విండో సిస్టమ్'ను అమలు చేస్తున్నామని, దీనివల్ల పెట్టుబడిదారులకు కాగితాల భారం తగ్గిందని వివరించారు. ఈ వృద్ధి పథంలోనే భారత్ త్వరలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రాజకుటుంబంలో పుట్టిన రాహుల్ కు ఒక పేద తల్లి పడిన బాధ, ఆమె కొడుకు పోరాటం అర్థం కావు: ప్రధాని మోదీ

ఢిల్లీ: దివంగతురాలైన తన తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి బీహార్ లో కొందరు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భావోద్వేగంతో స్పందించారు. అది కేవలం తన తల్లికి జరిగిన అవమానం కాదని, దేశంలోని కోట్లాది మంది తల్లులు, సోదరీమణులను కించపరచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిర్వహించిన ఓ ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు బీజేపీ ఆరోపించింది. మంగళవారం నాడు బీహార్‌కు చెందిన సుమారు 20 లక్షల మంది మహిళలతో వర్చువల్ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు పాల్గొన్న సభలో నా తల్లిని దూషించారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా బాధించాయి. బీహార్ ప్రజలు కూడా ఈ వ్యాఖ్యలతో బాధపడ్డారని నాకు తెలుసు" అని అన్నారు. తన తల్లి పడిన కష్టాలను గుర్తుచేసుకుంటూ, "మా బట్టల కోసం ప్రతి పైసా కూడబెట్టింది. అనారోగ్యంతో ఉన్నా పనిచేసి కుటుంబాన్ని పోషించింది. దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. తల్లి స్థానం దేవుడి కంటే గొప్పది" అని మోదీ ఉద్వేగానికి లోనయ్యారు. రాజకుటుంబాల్లో పుట్టిన రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్‌లకు ఒక పేద తల్లి పడిన బాధ, ఆమె కొడుకు చేసే పోరాటం అర్థం కావని విమర్శించారు. అధికారం కోసం స్వార్థంతో పనిచేస్తున్నారని, ప్రజలు తనను ఆశీర్వదించి ప్రధానిని చేస్తే కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. మోదీ తల్లిపై వ్యాఖ్యల పట్ల బీజేపీ నేతలు పాట్నాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# టీడీపీకి ఆ ధైర్యం లేదు

మొదటి పేజి తరువాయి

కడప జిల్లా నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా, ఇటీవల జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార టీడీపీ నేతలు అరాచకాలకు పాల్పడ్డారంటూ పలువురు గ్రామస్థులు ఆయన వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఓటర్లపై కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. "ఓటర్ల స్వేచ్ఛను హరించిన చంద్రబాబు" అంటూ ప్లకార్డులు ప్రదర్శించి తమ నిరసనను తెలిపారు. గ్రామస్థులు చెప్పిన విషయాలపై జగన్ స్పందిస్తూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించే ధైర్యం తెలుగుదేశం పార్టీకి లేదు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా అడ్డుకున్నారు. పోలీసుల సాయంతో దౌర్జన్యాలు చేశారు" అని జగన్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలతో ప్రజలను మోసం చేశారని కూడా ఆయన విమర్శించారు.

# దేశంలోనే తొలిసారిగా... సీకే దిన్నె పాఠశాలలో స్మార్ట్ కిచెన్ ప్రారంభం

రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆధునిక వంటశాల ద్వారా వేలాది మంది విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా సీకే దిన్నెతో పాటు కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున, కడపలో ఒకటి... మొత్తం ఐదు స్మార్ట్ కిచెన్‌లను మంత్రి లోకేశ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ఈ ఐదు వంటశాలల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన 13 వాహనాల ద్వారా ఆహారాన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ఈ వాహనాలను, వంట కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్వో ప్లాంట్‌ను కూడా మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో, ఆర్వో నీటిని మాత్రమే ఉపయోగిస్తూ ఇక్కడ వంట చేస్తారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచి, శుచితో కూడిన భోజనాన్ని నిర్దేశిత సమయానికి అందిస్తామని సిబ్బంది మంత్రికి వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం: మంత్రి లోకేశ్

ఈ కార్యక్రమం పనితీరును సమీక్షించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అమలుచేసే ఆలోచన ఉందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "సీకే దిన్నె స్మార్ట్ కిచెన్ ఒక పైలట్ ప్రాజెక్ట్. దీని పనితీరును నిశితంగా పరిశీలిస్తాం. తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుని, అవసరమైన మార్పులు చేసి మరింత మెరుగ్గా



తీర్చిదిద్దుతాం. ఈ ఏడాది డిసెంబర్ నాటికి కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్‌లను ఏర్పాటు చేసి, 1,24,689 మంది విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. అనంతరం స్మార్ట్ కిచెన్‌ను సందర్శించిన ఆయన, వంటకు ఉపయోగిస్తున్న సరుకుల నాణ్యతను, తయారీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

విద్యార్థులతో ముఖాముఖి... ఈసారి నాకూ పరీక్షే!

అనంతరం మంత్రి లోకేశ్ పదో తరగతి క్లాస్ రూంను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. గత ఏడాది కాలంగా విద్యావ్యవస్థలో తెచ్చిన సంస్కరణలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సెమిస్టర్ విధానంలో పాఠ్యపుస్తకాలు ఇవ్వడం వల్ల పుస్తకాల మోత బరువు తగ్గిందని విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు. సన్నబియ్యంతో భోజనం పెట్టడం వల్ల అన్నం చాలా రుచిగా ఉంటోందని క్లాస్ లీడర్ జాస్మిన్ చెప్పింది. ఈ సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్, కొత్త బెంచీలు కావాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని విద్యార్థులు కోరగా, త్వరలోనే వాటిని ఏర్పాటు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. కొత్తగా ఇచ్చిన యూనిఫాంలు, బ్యాగుల నాణ్యత బాగుందని, అయితే బ్యాగుల సైజు కొంచెం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని తాను గీసిన లోకేశ్ ముఖచిత్రాన్ని ఆయనకు బహూకరించింది. విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "డిసెంబర్ నాటికి సిలబస్ పూర్తవుతుంది. మీరంతా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి. ఈసారి పరీక్ష మీకు మాత్రమే కాదు, నాకు కూడా. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం" అని అన్నారు. తరగతి గదులను పరిశీలిస్తున్న సమయంలో గంగిరెడ్డి గణేశ్ రెడ్డి అనే విద్యార్థి నోట్‌బుక్‌లోని చేతిరాతను చూసి ముగ్ధుడైన లోకేశ్, ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణితో సమావేశమైన మంత్రి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు సూచనలు కోరారు. ఉపాధ్యాయులపై పీటీఎం మినహా మరే ఇతర అదనపు భారాన్ని మోపడం లేదని, విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకుని నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. అక్కడికక్కడే పాఠశాలలో ఆర్వో తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను మంత్రి లోకేశ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెంట జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఎమ్మెల్యేలు చైతన్య రెడ్డి, మాధవీరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్...

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలుకు వెళ్లొచ్చాక కవిత కొంతకాలం పాటు వ్యక్తిగత జీవితం మీదే ఫోకస్ చేశారు. అయితే.. ఈ ఏడాదిలో క్రియాశీలకంగా మారిన ఆమె 2.0 రాజకీయంతో సొంత పార్టీకే వరుస షాకులు ఇస్తూ వచ్చారు.

షాక్ నెంబర్ 1..

పార్టీ ఆవిర్భావ వేడుకలపై విమర్శలతో బహిరంగ లేఖ రాయడం మే నెలలో కలకలం రేపింది. రజతోత్సవ సభ(బీఆర్ఎస్ సప్లివర? జూబ్లీ వేడుకలో)లో సాగిన అధినేత ప్రసంగంపై కేడర్ అసంతృప్తిగా ఉందంటూ.. కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాయడం సంచలనంగా మారింది. ఈ క్రమంలో కేసీఆర్ దేవుడేకానీ చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ వ్యాఖ్యానించారు. అంతేకాదు.. తన తండ్రికి రాసిన లేఖను కొందరు ఉద్దేశపూర్వకంగానే బయటపెట్టారంటూ మండిపడ్డారామె.

షాక్ నెంబర్ 2..

పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చించడం మంచిదికాదన్న సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు ఆమె కౌంటర్ ఇచ్చారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి... కేవలం ట్వీట్లకే పరిమితం అయితే ఎలా? అని మే 29వ తేదీన జరిగిన మీడియా చిట్‌చాట్‌లో వ్యాఖ్యానించారు. ఆపై రెండు రోజులుగా కొత్తగా తెలంగాణ జాగృతి కొత్త కార్యాలయాన్ని బంజారాహిల్స్‌లో ప్రారంభించారు. అంతేకాదు.. ఈ ఏడాది కేటీఆర్ చేతికి కవిత రాఖీ కూడా కట్టకపోవడం చర్చనీయాంశంగా మారింది.

షాక్ నెంబర్ 3..

కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు విచారణ నోటీసులు ఇవ్వడంపై నిరసనగా.. జూన్ 10వ తేదీన ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించారామె. అయితే ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పూర్తిగా దూరంగా ఉంది.

షాక్ నెంబర్ 4..



జూన్ 16వ తేదీన.. ఫార్ములా ఈకార్ రేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ముందు విచారణకు హాజరైతే.. అదేరోజు అదేంపట్టనట్లు జగిత్యాలలో ఆమె పర్యటించారు.

షాక్ నెంబర్ 5..

జులైలో.. జహీరాబాద్‌లో జరిగిన బీసీ రిజర్వేషన్ల సభలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్‌మల్లన్న కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దానికి ఆమె వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు మండలి చైర్మన్‌కు ఆమె మల్లన్నపై చర్యలు తీసుకోవాలంటూ లేఖ కూడా రాశారు. అయితే ఇంత జరిగినా.. బీఆర్ఎస్ ఈ వ్యవహారానికి దూరంగా ఉంది.

షాక్ నెంబర్ 6..

బీఆర్ఎస్ కేడర్‌ను అయోమయానికి గురిచేసిన పరిణామం ఇది. జులై 26వ తేదీన ఉప్పల్‌లో కేటీఆర్ బీఆర్ఎస్‌వీ సభ, కొంపల్లిలో తెలంగాణ జాగృతి కార్యక్రమాలను కవిత నిర్వహించారు.

షాక్ నెంబర్ 7..

పార్టీతో సంబంధం లేకుండా బీసీ రిజర్వేషన్ల సాధనాదీక్ష చేపట్టారు. జై బీసీ.. జై జాగృతి నినాదాలు చేశారు

షాక్ నెంబర్ 7..

ఆగష్టు 5వ తేదీన మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నల్లగొండలో బీఆర్ఎస్‌ను నాశనం చేసిన లిల్లీపుట్ నేత వ్యాఖ్యానించడం తీవ్ర కలకలం రేపింది.

షాక్ నెంబర్ 8..

కాళేశ్వరంపై బాంబ్ పేల్చారామె. హరీష్‌రావు, సంతోష్ రావుల వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందంటూ సంచలన ఆరోపణలు చేశారు. తన తండ్రిపై సీబీఐ ఎంక్వైరీనా అంటూ రగిలిపోయిన ఆమె.. ఇంతదాకా వచ్చినా పట్టనట్లు ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారామె. ఈ వరుస షాకులిస్తున్నా.. తనపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఆమె విమర్శలకు మరింత పదును పెట్టారు. అయితే ఆమె చేసిన వ్యాఖ్యలను అధినేత కేసీఆర్ పరిగణనలోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కవితపై కఠిన చర్యలే ఉండాలని సీనియర్లు పలువురు కేసీఆర్ వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే జాగృతి సుదీర్ఘంగా బీఆర్ఎస్‌కు అనుబంధ సంస్థగా కొనసాగుతుండడం.. కవిత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటే తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందనే దానిపై బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ మంతనాలు జరిపారు. కవితపై తీసుకోబోయే చర్యలు రాజకీయంగా ఎలాంటి ప్రభావం ఉంటుందనే దానిపై తీవ్రంగా చర్చించారు. చివరాఖరికి సస్పెండ్ వైపే మొగ్గు చూపారు. ఇప్పుడు.. కవిత నెక్ట్స్ స్టెప్ ఏంటన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. మొత్తంగా.. బీఆర్ఎస్‌లో 2025 ఏడాది కల్వకుంట్ల కవిత కల్లోలనామ సంవత్సరంగా మిగిలిపోనుంది.

### 'మీకు కన్నడ తెలుసా?'.. కర్ణాటక సీఎం ప్రశ్నకు
## రాష్ట్రపతి ఆసక్తికర సమాధానం!

ఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కన్నడ భాషను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అడిగిన ఓ ప్రశ్నకు ఆమె చిరునవ్వుతో ఈ విధంగా సమాధానమిచ్చారు. మైసూరులోని అఖిల భారత వాక్ శ్రవణ సంస్థ (ఏఐఐఎస్‌హెచ్) వజ్రోత్సవ వేడుకల్లో సోమవారం ఈ ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి సమక్షంలో సీఎం సిద్ధరామయ్య తన ప్రసంగాన్ని కన్నడలో ప్రారంభించారు. ఆ తర్వాత వేదికపై ఉన్న రాష్ట్రపతి వైపు చూస్తూ నవ్వుతూ, "మీకు కన్నడ అర్థమవుతుందా?" అని ప్రశ్నించారు. దీనికి రాష్ట్రపతి తన ప్రసంగంలో బదులిచ్చారు. "గౌరవ ముఖ్యమంత్రికి నేను ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. కన్నడ నా మాతృభాష కాకపోయినా, మన దేశంలోని అన్ని భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలంటే నాకు ఎనలేని ప్రేమ. వాటన్నిటినీ నేను మనస్ఫూర్తిగా గౌరవిస్తాను" అని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ భాషను, సంస్కృతిని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. "నేను తప్పకుండా కొద్ది కొద్దిగా కన్నడ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను" అని ఆమె చెప్పడంతో సభలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. కాగా, కర్ణాటకలో నివసించే ప్రతి ఒక్కరూ కన్నడ మాట్లాడటం నేర్చుకోవాలని సీఎం సిద్ధరామయ్య గతంలో పలుమార్లు సూచించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పర్యటనలో భాగంగా తొలుత మైసూరు విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, సీఎం సిద్ధరామయ్య స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్, కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు, బీజేపీ ఎంపీ యదువీర్ వాడియార్ తదితరులు పాల్గొన్నారు.

### అమరావతిలో ఐటీకి కొత్త జోష్..
## 50 ఎకరాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రంగంలో ఒక కీలక ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ సంస్థ ఐబీఎం భాగస్వామ్యంతో 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ సోమవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టుతో రాజధాని ప్రాంతంలో అత్యాధునిక సాంకేతికతకు బీజం పడనుంది. ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, అమరావతిలో 50 ఎకరాల విస్తీర్ణంలో 'అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్' (ఏక్యూసీసీ) ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో ఐబీఎం కీలక పాత్ర పోషించనుంది. ఈ సెంటర్‌లో 133 బిట్ సామర్థ్యమున్న సిస్టమ్‌తో పాటు, 5కే గేట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఉచితంగా ఏర్పాటు చేసేందుకు ఐబీఎం ముందుకొచ్చింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం పెట్టిన ప్రతిపాదనలకు ఐబీఎం అంగీకారం తెలిపింది. దీని ప్రకారం, చదరపు అడుగుకు రూ. 30 చొప్పున చెల్లించడంతో పాటు రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు నాలుగేళ్ల పాటు ఏటా 365 గంటల ఉచిత ఇంటర్నెట్ సేవలను అందించనుంది. ఈ క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో రాజధానిలో సమాచార, సాంకేతిక రంగాలకు సరికొత్త దిశానిర్దేశం లభించనుందని అధికారులు భావిస్తున్నారు.

# కేసీఆర్, హరీశ్ రావులకు ఊరటనిచ్చిన హైకోర్టు

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని నిరోధించాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకల కేసును దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. సీబీఐ దర్యాప్తునకు, జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికకు ఎలాంటి సంబంధం ఉండదని కూడా ఏజీ స్పష్టం చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ పిటిషన్‌పై లోతైన విచారణ జరపాల్సి ఉందని అభిప్రాయపడింది. వెకేషన్ అనంతరం దీనిపై విచారణ చేపడతామని పేర్కొంటూ, తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు పిటిషనర్లపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో కేసీఆర్, హరీశ్ రావులకు తాత్కాలికంగా ఊరట లభించినట్లయింది.ః

# రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. నాలుగేళ్ల క్రితం నమోదైన ఒక కేసులో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయనకు మినహాయింపు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, 2021లో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టాయి. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు రేవంత్ రెడ్డితో పాటు పలువురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, తనపై నమోదైన ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, కింది కోర్టులో విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావడం నుంచి ఆయనకు మినహాయింపు ఇచ్చింది. ఈ వ్యవహారంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావును హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల, అనగా అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

### దేవుడు రాజశేఖర్ రెడ్డి గారిని
## గొప్పగా వాడుకున్నారు: షర్మిల

అమరావతి: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె, ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఘన నివాళులు అర్పించారు. తన తండ్రి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఇప్పటికీ ఎందరో తమ ఇళ్లలో దేవుడిగా పూజిస్తున్నారని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. "వైఎస్ఆర్ గారిది అద్భుతమైన జీవితం. దేవుడు రాజశేఖర్ రెడ్డి గారిని గొప్పగా వాడుకున్నారు. ఆయన మరణించి 16 ఏళ్లు అయినా నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఇప్పటికీ దేవుడి పటాల పక్కన వైఎస్ఆర్ గారి ఫోటో పెట్టి పూజిస్తున్నారు. ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి గొప్ప పథకాలు వైఎస్ఆర్ గుండెల్లోంచి పుట్టినవి. ఈ పథకాలతో లబ్ధి పొందని తెలుగు గడపే లేదు. వైఎస్ఆర్ గారిని గుండెల్లో పెట్టుకొని పూజించే ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. వైఎస్ఆర్ గారు చనిపోయాక ఆ బాధను జీర్ణించుకోలేక గుండె పగిలి 700 మంది చనిపోయారు. ఈ సందర్భంగా వారికి కూడా మనసారా నివాళులు అర్పిస్తున్నాం" అని షర్మిల పేర్కొన్నారు.

## భారత్‌లో తయారైన అతి చిన్న చిప్.. ప్రపంచంలో అతిపెద్ద మార్పు తేవడం ఖాయం: ప్రధాని మోదీ

ఢిల్లీ: భారత్‌లో తయారైన అతి చిన్న చిప్ ప్రపంచంలో అతిపెద్ద మార్పును తీసుకువచ్చే రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ రంగంలోకి ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ, ప్రస్తుతం భారతదేశ పురోగతిని ఎవరూ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన 'ఇండియా సెమీకాన్ 2025' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "భారత్‌లో తయారైన చిన్న చిప్ ప్రపంచ గతిని మార్చేస్తుంది. మనం ఈ రంగంలోకి ఆలస్యంగా వచ్చినా, ఇప్పుడు మమ్మల్ని ఎవరూ ఆపలేరు" అని అన్నారు. 20వ శతాబ్దపు ఆర్థిక వ్యవస్థను పెట్రోలియం నడిపిస్తే, 21వ శతాబ్దపు భవిష్యత్తును సెమీకండక్టర్లే నిర్దేశిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. "ఒకప్పుడు చమురు బావుల నుంచి ఎంత పెట్రోల్ తీశారన్న దానిపై ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉండేది. కానీ నేడు, ప్రపంచ అసలైన శక్తి ఒక చిన్న చిప్‌లో ఇమిడి ఉంది. పరిమాణంలో ఇది చిన్నదే అయినా, ప్రపంచ ప్రగతిని వేగవంతం చేసే సత్తా దీనికుంది" అని మోదీ అన్నారు. ఈ కార్యక్రమానికి 40 నుంచి 50 దేశాల ప్రతినిధులు హాజరుకావడమే భారతదేశ యువశక్తి, ఆవిష్కరణలపై ప్రపంచానికి ఉన్న నమ్మకానికి నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు. "ప్రపంచం భారత్‌ను విశ్వసిస్తోంది. మనతో కలిసి సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించేందుకు సిద్ధంగా ఉంది" అని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్ విలువ 600 బిలియన్ డాలర్లుగా ఉందని, రాబోయే కొన్నేళ్లలో ఇది 1 ట్రిలియన్ డాలర్లను దాటుతుందని అంచనా వేశారని మోదీ గుర్తుచేశారు. ఈ వృద్ధి కారణంగానే పెట్టుబడిదారులు భారత్ వైపు చూస్తున్నారన్నారు. కేవలం బ్యాక్-ఎండ్ పనులకే పరిమితం కాకుండా, డిజైన్ నుంచి తయారీ వరకు పూర్తిస్థాయి సామర్థ్యంతో భారత్ ఎదుగుతోందని తెలిపారు. తమ ప్రభుత్వ విధానాలు తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా దీర్ఘకాలిక లక్ష్యాలతో రూపొందించబడ్డాయని, ఇప్పటికే రెండో దశ సెమీకండక్టర్ మిషన్‌పై దృష్టి సారించామని వెల్లడించారు. "భవిష్యత్తులో మన గుర్తింపు 'డిజైన్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా'నే అవుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### శ్రీశైలం జలాశయానికి తగ్గుతున్న వరద..
## 9 గేట్లు ఎత్తి నీటి విడుదల

:జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. దీంతో ఒక గేటు మూసివేసి ప్రస్తుతం 9 గేట్ల ద్వారా నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులోకి 2,93,723 క్యూసెక్కులు చేరుతుండగా.. 3,34,628 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.70 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.46 టీఎంసీలుగా కొనసాగుతోంది.

# సెప్టెంబర్ 4 న జరిగే బీఆర్ఎస్ పార్టీ సన్నాహ సమావేశాన్ని విజయవంతం చేయాలి

## రాబోయే ఎన్నికలకు సన్నద్ధం కావాలి రేగా పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం లోకల్ గైడ్ : సెప్టెంబర్ 10, 11 వ తేదీలలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాటు చేయనున్న సన్నాహ సమావేశం సెప్టెంబర్ 4వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు కరకగూడెం, గుండాల,ఆళ్ళపల్లి మండలాలకు కరకగూడెం స్పందన గార్డెన్ నందు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు తెలిపారు. ఈ సమావేశానికి మూడు మండలాల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, పీఏసీఎస్ అధ్యక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, విద్యార్థులు,యువజన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సోషల్ మీడియా, ఉద్యమకారులు, కార్మిక సంఘల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయ్యాలని పిలుపునిచ్చారు. కరకగూడెం, గుండాల, అళ్ళపల్లి మండలాల జెడ్పిటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేయాలనుకున్న ఆశావాహులు వారి పూర్తి బయోడేటాతో హాజరుకావాలని కోరారు. సమావేశం అనంతరం జెడ్పిటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులను నిర్ణయిస్తున్నట్లు అయన తెలిపారు.

# పల్లె పహాడ్ కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



తుర్కపల్లి, (లోకల్ గైడ్) తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామ కుమ్మర సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జాగిల్లపురం రాజయ్య, యూత్ అధ్యక్షునిగా జాగిళ్ళపురం బాల కృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య ,ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ, ఆలేరు కన్వీనర్లు జివిలికపల్లి ఆంజనేయులు, దేవరుప్పల మల్లేష్, ప్రచార కార్యదర్శి కొండల్, గ్రామస్తులు ఇంద్రపాలకృష్ణ, జాగిలాపురం సత్తయ్య ,శ్రీనివాస్, రాములు ,మహేష్ ,భాస్కర్ ,వినయ్ పాల్గొన్నారు

# 20న భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాస దొడ్డి కొమరయ్య భవనములో కరపత్రం ఆవిష్కరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్). తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ జిల్లా పదవ మహాసభలు ఈనెల 20న నలగొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యండి సలీం తెలిపారు.మంగళవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సీఐటీయూ ) నలగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20న జరుగు జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అందమైన భవనాలు బహుళ అంతస్తులు నిర్మిస్తున్న తాపీ మేస్త్రీలు, మట్టి పనివారు, రాడ్ బెల్డింగ్, సెంట్రింగ్, కాంక్రీట్, కార్పెంటర్స్, పెయింటర్స్, ప్లంబర్, టైల్స్ ,మార్బుల్స్, ఎలక్ట్రిషన్, శానిటరీ, హౌస్ వైరింగ్ , పిఓపి, ఇంటీరియర్ డిజైనింగ్, గ్లాస్ ఫిట్టింగ్, స్టోన్ క్రషర్, ఇటుక బట్టి, రాయి కొట్టుట, సిమెంట్ బ్రిక్స్, ఇసుక క్వారీ, సున్నం బట్టి, ఆడ, మగ తదితర అడ్డ కూలీల పాత్ర అమోఘమైనదని దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తు ఈ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులు అనేక కష్టాలు అనుభవిస్తున్నారని వారిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు కార్మికుల పోరాట ఫలితంగా 1996 భవన నిర్మాణ కార్మిక కేంద్ర చట్టం ఐక్యత పోరాటాల వలన దేశవ్యాప్తంగా వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలు సాధించుకోగలిగామని అన్నారు. ఇవి కొంతమేరకే కార్మికులకు ప్రయోజనాలు కల్పిస్తున్నాయని వాటిని విస్తృత పరచాల్సిన ప్రభుత్వాలు నాలుగు లేబర్ కోడు విధానాలు తీసుకువచ్చి ఉన్న సంక్షేమ బోర్డును ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతున్న సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలు సెప్టెంబర్ 20న నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలు చేసిన కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు మూడు సంవత్సరాల లో నిర్వహించవలసిన కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభల జయప్రదం కోసం అన్ని రంగాల కార్మికులు వ్యాపారస్తులు అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక హార్థిక సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సీఐటీయూ )నలగొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సలివోజు సైదాచారి అవుట రవీందర్, కోశాధికారి దేవరపల్లి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు నోముల యాదయ్య, సాగర్ల మల్లయ్య, పాక లింగయ్య, సహాయ కార్యదర్శి భీమనపల్లి శంకర్, కొండేటి అంజయ్య మన్నే శంకర్ బత్తుల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

# భారీ విగ్రహా మండపాలను సందర్శించిన ఎలక్ట్రిసిటీ సూపర్డెంట్ సిబ్బంది



ఖమ్మం : లోకల్ గైడ్ :ఖమ్మం టౌన్ ఏరియాలలో భారీ విగ్రహాలని అత్యంత ఎత్తైన విగ్రహాల మండపాలను ఎలక్ట్రిసిటీ సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీనివాస చారి, టౌన్ డీఈ రామారావు, ఏడీఈ నాగార్జున, ఏఈ క్రాంతి సింహ ఖమ్మం టౌన్ లో ఉన్న భారీ విగ్రహాలను వాటి యొక్క మండపాలను సందర్శించినారు, మండపాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ మెంబర్లకు నిమజ్జనంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరుగాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ తరపున తెలిపారు. కరెంటు లైన్ రోడ్డు క్రాస్ ఉన్న సర్వీస్ వైర్లను తొలగించుటకు వాటి స్థానంలో కొత్త పోల్స్ వేయుటకు ఎస్ఈ కమిటీ వారు అడిగిన విన్నపాలను డిపార్ట్మెంట్ తరపున చేయుటకు ఆదేశించారు. వినాయక నిమజ్జనం రోజు ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలని, కమిటీ సభ్యులు, భక్తులందరూ డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని ఎస్ ఈ శ్రీనివాస్ చారి కోరారు.

# కార్యకర్త కుటుంబానికి మేకల వీరన్న యాదవ్ చేయూత



(లోకల్ గైడ్ మహబూబాబాద్ )కేసముద్రం మున్సిపాలిటీ పరిధి కేసముద్రం విలేజ్ చేతన్య నగర్ కాలనీలో ఇటీవల అకాల మరణం చెందిన వల్లందాస్ కొమురయ్య కుటుంబానికి టిపిసిసి ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ ఒక క్వింటా బియ్యం కేసముద్రం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కత్తెరసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్ బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్ మండల ఎస్టీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్ చైతన్య నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండ్యాల లక్ష్మణ్ మాజీ వార్డ్ మెంబర్ మేకల లచ్చుమ్మ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సుభాష్ రెడ్డి బోళ్ల కటయ్య ఉల్లి వెంకటేశ్వర్లు లావుడియా వెంకన్న అజ్మీర రాజు శ్రీరాముల సమ్మయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# చోరీకి గురైన 65 సెల్ ఫోన్లను తిరిగి బాధితులకు అప్పగించిన జిల్లా ఎస్పీ




నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశనుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సి ఈ ఐ ఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి నెల రోజుల్లో 65 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం పోగొట్టుకున్న, చోరీకి గురైన 65 మొబైల్ ఫోన్లు (ఏడు లక్షల ఎనభై వేల విలువ గల ఫోన్లను) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.లిఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ వినియోగదారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లావెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు.ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1631ఫోన్లు (సుమారుగా కోటి తొంభై ఐదు లక్షల డెబ్బై రెండు వేల రూపాయల విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు.సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా సి ఈ ఐ ఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.



నిర్మల్ : లోకల్ గైడ్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందకు కుబీర్ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. లిబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు మాజీ శాసనసభ్యులు జీ.విఠల్ రెడ్డి ముధోల్ నియోజకవర్గం కుబీర్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేద ప్రజల క్షేమం సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేసిందని , ఉచిత కరెంటు, మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని నిరూపించుకున్నారని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు బీసీ సోదరులకు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనెలు కళ్యాన్, ఎక్స్ జెడ్పిటిసి శంకర్ చౌవాన్, ఎక్స్ పిఎసిఎస్ చైర్మన్ రాములుసార్, మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్, ఏఎంసీ వైస్ చైర్మన్ హైమద్, ఏఎంసీ డైరెక్టర్లు అరుణ్, రజ సింగ్, మాజీ సర్పంచులు బంక ఆనంద్, దత్తు గౌడ్, విజయ్ కుమార్,దేవేందేర్, దత్తురం పాటేల్,ఎక్స్ ఎంపిటిసి డి.నాగలింగం, బి.పెంటాజి మైనార్టీ నాయకులు జావిద్ ఖాన్, రావుప్, సీనియర్ నాయకులు సూది రాజన్న,బి.సాయినాథ్, కే. సాయినాథ్,ఎన్.మల్లేష్,సాహెబ్ రావు పటేల్,గంగయ్య, డి.బాలాజీ,అలికి దత్తు, డి.మహేష్,దత్తాత్రి,బాల ఆనంద్,మిలింద్,బక్కన్న తదితరులు ఉన్నారు.

# బాలలు హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం



గట్టు, లోకల్ గైడ్:గట్టు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మహిళ శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం బాలల సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం జిల్లా బాలల పరిరక్షణ అధికారి నరసింహ హాజరై మాట్లాడుతూ రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కోసం ఈ బాల రక్ష భవన్ ఏర్పాటు చేశారని, ఈ బాల రక్ష భవన్ అందిచే సేవలు గురించి మరియు అదేవిధంగా బాల్యం పిల్లల హక్కు అని వారు అందరూ స్వేచ్ఛా వాతావరణంలో పెరగాలనీ తెలిపారు, చిన్న వయసు నుండి లక్ష్యం పెట్టుకొని చదవాలని సూచించారు. ఆడపిల్లల పై సోదరాబావంతో ఉండాలని తెలిపారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి తెలియజేస్తూ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించారని,ఈ చట్టంలో బాలబాలికలకు సమానమైన రక్షణ లభిస్తుంది, ఇటీవల కాలంలో ప్రతి చోట ఎదురవుతున్న సమస్య లైంగిక వేధింపులు, కుటుంబ సభ్యులు, ఇతర వ్యక్తుల చేతుల్లో బాలలు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. కాబట్టి ఎవరైనా ముట్టుకున్న పుడు ఏది సురక్షితం ఏది ఆసురక్షితం అనే విషయం తెలుసుకోవాలి. బాలలు ఎవరి నుంచైనా ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా చిన్న వయసులోనే పెళ్లిలు చేయడం చట్ట రీత్యా నేరం అని చెప్పారు, అయితే ఇలా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే గ్రామంలో ఉండే బాలల పరిరక్షణ కమిటీ కి లేదా డయల్ 100 లేదా 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సామాజిక మద్యమం వల్ల పిల్లలు చెడు అలవాట్లు కు లోనై అవకాశం ఉన్నది కాబట్టి బాలల అందరూ కూడా కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్స్ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది నవీన్, పాఠశాల ఇచార్జ్ ఉపాధ్యాయులు నర్సింహులు, పోలీసు కానిస్టేబుల్ స్వామి, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారాసా నాయకుల నిరసనలు, రాస్తా రోకో



గట్టు, లోకల్ గైడ్ :కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ మంగళవారం భారాసా నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వారు బస్టాండులో రోడ్ పై కూర్చుని రాస్తా రోకో చేశారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ నాయకులు ఆరోపించిన అక్రమాలాన్ని అవస్థవాలని, వాటి పై కాంగ్రెస్ నాయకులు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అంగడి బస్వారాజు, రాము నాయుడు, వెంకటేష్, కిష్టన్న తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

## -క్రమశిక్షణ ఉల్లంఘనపై కేసీఆర్ కీలక నిర్ణయం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ రాజకీయాలలో భారీ సంచలనం రేపిన పరిణామం ఇది. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కే.చంద్రశేఖర్ రావు తన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తించడం, వ్యాఖ్యలు చేయడం వంటి క్రమశిక్షణ ఉల్లంఘనలు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ నేతలు వెల్లడించారు. గత కొద్దికాలంగా పార్టీ అంతర్గత వ్యవహారాలపై కవిత చేసిన ఆరోపణలు, ముఖ్యంగా తన బంధువులపై చేసిన విమర్శలు పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. హరీశ్ రావు, సంతోష్ కుమార్ వంటి సీనియర్ నేతలపై ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించాయని కేసీఆర్ భావించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే కఠిన చర్యగా సస్పెన్షన్ విధించారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ నిర్ణయం బీఆర్ఎస్‌లో కుటుంబ విభేదాలు బయటపెట్టిన ఘట్టంగా నిలుస్తుంది. తెలంగాణలోనే కాక జాతీయ స్థాయిలో కూడా ఈ పరిణామం ప్రభావం చూపే అవకాశం ఉంది. పార్టీ భవిష్యత్తు, కేసీఆర్ వారసత్వంపై ఈ చర్య కీలక మలుపు కానుందనే చర్చ నడుస్తోంది. సారాంశం:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన కుమార్తె ఎమ్మెల్సీ కవితను క్రమశిక్షణ ఉల్లంఘనల కారణంగా సస్పెండ్ చేశారు. ఈ చర్యతో పార్టీ అంతర్గత విభేదాలు బహిర్గతం అవ్వగా, తెలంగాణ రాజకీయాలలో కొత్త సమీకరణాలకు దారితీయవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అమీన్ పూర్ లో వినాయక మండపాల,లో అన్నప్రసాద వితరణ

## - పాల్గొన్న మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ట్రైలర్స్ కాలనీ, టీచర్స్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం భక్తులతో కలిసి గణనాథుని ఆశీస్సులు తీసుకుని, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మాట్లాడుతూ..గణనాథుని కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్, సీనియర్ నాయకులు దాసు యాదవ్, కొల్లూరి యాదగిరి, తదితరులు పాల్గొని భక్తులతో కలిసి వినాయకుడి దర్శనం చేసుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రసాయన శాస్త్రంలో పీహెచ్‌డీకి అర్హత సాధించిన..దివ్యకుమార్ వేమూరి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి దివ్యకుమార్ వేమూరి డాక్టరేట్ పట్టా సాధించారు. యాంటీవైరల్ డ్రగ్స్‌లో మలినాలను గుర్తించడం, అంచనా వేయడం కోసం లిక్విడ్ క్రోమాటోగ్రఫీ పద్ధతుల అభివృద్ధి, ధృవీకరణపై ఆయన పరిశోధన చేశారు.ఈ పరిశోధనకు మార్గ దర్శకత్వం వహించిన రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గుండ్ల రాంబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో, ఐసీహెచ్ మార్గదర్శకాల ప్రకారం రూపొందించిన లిక్విడ్ క్రోమాటోగ్రఫీ పద్ధతులు ఔషధ నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడంలో ఔషధ పరిశ్రమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. దివ్యకుమార్ విజయంపై గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగంతో పాటు పలువురు అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు

# ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశం

## ఈ నెల 4న ఉద్యోగమేళా

నిజామాబాదు ,లోకల్ గైడ్ :నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 4 న ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి బి. పి మధుసూదన్ రావు తెలిపారు . ఇట్టి ఉద్యోగ మేళాకు ముతూట్ మనీ , బ్లింకిట్ , కంపెనీలు ఈ క్రింది ఉద్యోగాల కోసం నియామకాలు చేపడుతారని తెలిపారు .అట్టి ఉద్యోగాలు: సేల్స్ మేనేజర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ ,సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ , పికర్ పాకర్ . అర్హతలు: ఏదయినా డిగ్రీ , ఎంబిఎ , ఇంటర్ , టెన్త్ క్లాస్ .జాబ్ లొకేషన్: నిజామాబాదు మరియు జిల్లా మరియు తెలంగాణ వ్యాప్తంగా ఖాళీలను బట్టి భర్తీ చేయబడును . కావునా ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం , శివాజీ నగర్, నిజామాబాదు నందు ఈ నెల 4 న ఉద్యోగ మేళ ఉదయం 10.30 గం'ల నుండి మధ్యాహ్నం లోపల పాల్గొనగలరని సూచించారు .ఇతర వివరాలకు 9959456793, 9948748428, 6305743423 ఫోన్ ద్వారా సంప్రదించగలరు. అభ్యర్థులు తమ బయో డేటా, ఆదార్ కార్డు, ఎస్ ఎస్ సి మెమో, ఫోటో తీసుకురాగలరని తెలిపారు .

# పాలకుర్తి మండలంలో బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరిక.



పాలకుర్తి (లోకల్ గైడ్)పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా మరో ముఖ్యమైన చేరిక జరిగింది. కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జెత్య తండాకు చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డ్ సభ్యుడు నరసింహ నాయక్ గారు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సీనియర్ నాయకులు రామ్దాన్ వీరన్న, ఫుల్ సింగ్, బీమా నాయక్, సంగ్యా కిష్టు నాయక్ లు కూడా పాల్గొన్నారు. వీరంతా కలిసి కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి, భవిష్యత్తులో ప్రజలకు న్యాయం చేయగలదని నమ్మకం వ్యక్తం చేశారు.ఈ చేరికలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



ప్రత్యక్షంగా పాల్గొని వారిని ఆహ్వానించారు. పార్టీ తత్వ సూత్రాలను, ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబాటును వివరించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ క్రమంగా బలోపేతం అవుతోంది. గ్రామ స్థాయిలోనుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు మన పార్టీలో చేరుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. మనం అందరం కలిసికట్టుగా పని చేస్తే ప్రజల ఆశయాలను నెరవేర్చగలమని నమ్ముతున్నాను అని అన్నారు.స్థానికంగా కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కొత్తగా చేరిన నాయకులకు స్వాగతం పలికి, పార్టీ బలోపేతం దిశగా కలిసి ముందుకు సాగుదామని సంకల్పించారు.

## వినాయక నవరాత్రుల సందర్భంగా

# కృష్ణమూర్తి చారి విరాళాలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు, కే.కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి భక్తిశ్రద్ధలతో వివిధ వినాయక మండపాలను దర్శించి విరాళాలు అందజేశారు.ఎల్ఐజీ భారతి నగర్ ఉత్సవ కమిటీ వినాయక మండపానికి విగ్రహం కొరకు 10 వేలు విరాళం అందించారు. రామచంద్ర పురం బొంబాయి కాలనీ వార్ యువసేన మండపానికి 5 వేలు అందజేసి యువసేన సభ్యులను అభినందించారు. కీర్తి మహల్ రావణ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్నప్రసాదం కోసం 5 వేలు అందించారు. అలాగే ఎల్ఐజీ కాలనీ వాయుసేన యూత్ అసోసియేషన్ వినాయక మండపానికి కూడా అన్నప్రసాదం నిమిత్తం 5 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ..వినాయక నవరాత్రులను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్న యువసంఘాలను అభినందిస్తూ, వినాయకుని దయతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సునంద కృష్ణ మూర్తి, రాజేందర్ చారి, సాయి వెంకట్ హర్ష చారి, అనిత, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులలో వేగం పెంచండి

## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ లు, హెచ్ఎండబ్ల్యూఎస్, విద్యుత్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఎమ్మెల్యే సందర్భంగా మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం, జిన్నారం, ఇస్నాపూర్, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీ లకు శాశ్వత భవనాల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇస్నాపూర్‌లో డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం చూపేందుకు జిహెచ్ఎంసి అధికారులతో చర్చిస్తామని చెప్పారు.సెప్టెంబర్ 10న బంధం కొమ్ము, ఉస్మాన్ నగర్ పరిధిలో నూతన రిజర్వాయర్లను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. వర్షాలకు దెబ్బతిన్న రహదారులను తక్షణమే తాత్కాలికంగా మరమ్మతులు చేసి, రాబోయే రోజులలో శాశ్వత పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ఇంజనీరింగ్ కాలేజీ లో ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థినికి 80000 చెక్కు అందజేత.

### శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పోచంపల్లి రమణారావు .






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). సెయింట్ మేరీస్ కాలేజీలో చదువుతున్న ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని గూడా మనస్విని ఫస్ట్ ఇయర్ కాలేజీ ఫీజు కొరకు శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పోచంపల్లి రమణారావు విద్యార్థినితండ్రి గూడా జయరాం కి చెక్కు అంద చేశారు. గత సంవత్సరం కూడా ఇదే అమ్మాయికి 80,000 చెక్కు అందజేయడం జరిగింది. శ్రీ వైష్ణవి చారిటబుల్ తరపున ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు విద్యాదానం చేసిన విషయం పాఠకులకువిదితమే .ఇట్టి కార్యక్రమంలో కోశాధికారి దేవులపల్లి రంగా రావు మాట్లాడుతూ తమలో ఎంతో ప్రతిభ ఉండి ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో దేశ్ముఖ్ రమా కుమార్ కుమార్, డి అశోక్ కుమార్, మంత్రి లీలా భాయ్. గూడా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చెక్కు అందుకున్న గూడ జయరాం ట్రస్ట్ సభ్యులకుధన్యవాదాలుతెలియజేశారు.

## వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పింఛన్ల

### -పెంపు వరకు ఉద్యమం ఎంఆర్పీఎస్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెల్లాపూర్ మున్సిపల్ లోని కొల్లూరులో ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 3 గంటలకు బిఆర్ జి గార్డెన్ ఫంక్షన్ హాల్లో వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పింఛన్ల పెంపుదలపై సన్నాహక సమావేశం జరగనుంది. ఈ సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారు. సెప్టెంబర్ 9న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో వికలాంగుల చేయూత పింఛన్ల మహాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు వి.ఎస్.రాజు మాదిగ, రామారాపు శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు

## ఎన్జీ కాలాశాల ముందు గణనాథుని దగ్గర అన్నదానం..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్)స్థానిక ఎన్జీ కళాశాల ముందు నెలకొల్పిన గణనాథుని మండపం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ ఎన్. జి. కళాశాల విద్యార్థి సంఘ నాయకులు. బోనగిరి దేవేందర్. పర్వతం వేణు. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనవాయితీగా వస్తున్న ఎన్జీ కళాశాల ముందు నెలకొల్పిన గణనాథుని దగ్గర అన్నదానం నిర్వహించడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో. తోటగిరి బాబు. సాయి కిరణ్. విష్ణు. తోటరాజు. గణేష్. రాము. సచిన్. వాసు. హరీష్. తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తే కెసిఆర్ పై సీబీఐ కేసులా.?

### జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.



మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ (లోకల్ గైడ్): (జడ్చర్ల)కాలేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి జడ్చర్ల చౌరస్తాలో ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారుఈ



సందర్భంగా: మాజీ మంత్రి జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ మీద సిబిఐ కేసు...?బీడు పడిన భూములకు గోదావరి జలాలు ఇచ్చి రాష్ట్రాన్ని పచ్చని పంటలతో దేశంలోనే నెంబర్ వన్ స్థాయి లో నిలబెట్టిన ఘనత కేసీఆర్ కి దక్కుతుంది. అలాంటి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయలని రేవంత్ రెడ్డి కక్ష్య తో మేడిగడ్డ వద్ద కుంగిన పిల్లర్ ను మరమత్తులు చేయకుండా రైతాంగానికి నీళ్ళు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారుఒకపక్క రైతులకు యూరియా దొరకాక ఇబ్బందులు పడుతుంటే మా పార్టీ నాయకులు కేటిఆర్ , హరీష్ రావు , ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ లు అందరు కలిసి రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోండి అని ధర్నా చేస్తే.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవేవీ పట్టించుకోకుండా అసెంబ్లీలో రైతుల సమస్యల పై చర్చ జరపకుండా కాళేశ్వరం పై కేసీఆర్ పై కక్ష్య సాధింపు చర్యలు చేస్తుంది ప్రభుత్వం.కేసీఆర్ కొండ పోచమ్మ, మల్లన్నసాగర్, లాంటి పెద్దబిరిజర్వాయర్ లు కట్టి రైతులకు నీళ్ళు ఇచ్చి అందుకుంటే...రెండు జాతీయ పార్టీలు వాళ్ళ వ్యక్తి గత స్వలాభం కోసం రైతులను ఆగం చేస్తున్నారు.తెలంగాణ రైతులు అన్ని గమనిస్తున్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు గుణపాఠం తప్పదు అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.జడ్చర్ల నియోజకవర్గం లోని అన్ని మండలాల, గ్రామాల తాజా /మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూవత అందురూ అధిక సంఖ్యలో తరలివచ్చి ధర్నా కార్యక్రమం పాల్గొన్నారు

## గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు



కామారెడ్డి ,లోకల్ గైడ్ : జిల్లా కేంద్రముల్ ఎలాంటి అంచనీయ సంఘటన జరగకుండా గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తో కలిసి గణేష్ నిమజ్జనం



నిర్వహించనున్న పట్టణ సమీపంలో గల టేక్రియాల్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణమును అనుకొని ఉన్న టేక్రియల్ చెరువులో గణేష్ నిమజ్జనం సందర్భంగా దాదాపు 700 లకు పైగా గణేషులను నిమజ్జనం చేసే అవకాశం ఉన్నదని అన్నారు . ఆ రద్దిని దృష్టిలో పెట్టుకొని గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఆపస్థితి కలగకుండా టేక్రియాల్ చెరువు వద్ద ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. చెరువులోకి ఎవరు పడితే వారు వెళ్లకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని, గణేష్ లను నీళ్లలో వేయడానికి పెద్ద క్రేను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు . వాటర్ ప్రూఫ్ షామియానా ఏర్పాటుచేసి రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, ఫిషరీస్ ఫైర్ తదితర శాఖలచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు . గణేష్ లకు తగలకుండా విద్యుత్ వైర్లను పైకి పెంచాలని, విద్యుత్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. చెరువుకు వచ్చే రహదారికి మరమ్మత్తు చేసి సిద్ధం చేయాలని, ఈనెల 4, 5, 6 తేదీలలో అధిక సంఖ్యలో వినాయకులు వస్తాయి. కాబట్టి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి వరుస క్రమంలో వినాయకులను నీళ్లలో వేసేలా పర్యవేక్షించాలని సూచించారు. కామారెడ్డి ఆర్డీవో, తాసిల్దార్, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి ఆర్డిఓ వీణ, తాసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టేక్రియాల్ లో వినాయకులు వచ్చే రహదారిని పరిశీలించారు

## ఫరూక్నగర్లో లడ్డు వేలం సందడి

### అతిథిగా అందే మోహన్

### లడ్డు సొంతం చేసుకున్న ఎల్ జి మీడియా ప్రతినిధి



లోకల్ గైడ్ షాద్ నగర్:- ఫరూక్నగర్, సెప్టెంబర్ 2గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఫరూక్నగర్లో నిర్వహించిన లడ్డు వేలం ఘనంగా సాగింది. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకుడు అందే మోహన్ ప్రత్యేక అతిథిగా హాజరై ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు.లడ్డు వేలంలో ఎల్ జి మీడియా ఛానల్ ప్రతినిధి పట్నం ప్రతాప్ శ్రీనివాస్ (రిపోర్టర్, మేనేజర్ %-% రంగారెడ్డి ఉమ్మడి జిల్లా) పాల్గొని లడ్డును విజయవంతంగా సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా అందే మోహన్ మాట్లాడుతూ %-% "లాంటివి సాంప్రదాయ ఉత్సవాలు ప్రజలలో ఐక్యతను పెంచుతాయి. సామూహికంగా జరుపుకోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల వాతావరణం ఆనందభరితంగా మారుతుంది" అని అన్నారు.అలాగే పట్నం ప్రతాప్ శ్రీనివాస్ మాట్లాడుతూ "ఫరూక్నగర్ ప్రజల ఉత్సాహం అభినందనీయం. ఈ లడ్డు దక్కించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని లడ్డు వేలాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన విద్యాశాఖ అధికారి భోజన్న



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దర్శనం భోజన్న మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ విద్యాశాఖ అధికారి భోజన్న ను అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ డీఈవోగా పనిచేసిన రామారావు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవడంతో జనగామ జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న భోజన్నను నిర్మల్ జిల్లాకు ఎఫ్ఏసీ డీఈవోగా నియమితుయ్యరు.

## ఇందిరమ్మ ఇంటిని త్వరగా నిర్మించుకునేలా అవగాహన కల్పించాలి

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా, నాణ్యతతో, ప్రభుత్వం రూపొందించిన నమూనాతో నిర్మించుకునేలా, ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని సందర్శింపజేసి అవగాహన కల్పించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల కేంద్రంలో జరుగుతున్న ఇందిరమ్మ నమూనా ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. ప్రతి ఇల్లు ఎన్ని చదరపు అడుగుల్లో నిర్మాణం జరుగుతోందో, ఒక ఇల్లు పూర్తి చేయడానికి సగటున ఎన్ని రోజులు పడుతుందో అనేవి కలెక్టర్ ఆరా తీశారు.కలెక్టర్ మాట్లాడుతూనమూనా ఇల్లు మండలంలోని అన్ని లబ్ధిదారులు చూసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. తద్వారా లబ్ధిదారులు ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఇల్లు ఎలా ఉండాలో తెలుసుకొని నిర్మాణంలో నాణ్యతను నిర్ధారించుకోవచ్చని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పనుల నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి లబ్ధిదారు సమయానికి తన ఇల్లు అందుకునేలా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ పండు నాయక్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 2(లోకల్ గైడ్):(జడ్చర్ల )మాజీ ముఖ్యమంత్రి, ప్రజల మనసుల్లో చిరస్మరణీయ నాయకుడైన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం జడ్చర్ల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆచరణలో పెట్టిన సంక్షేమ పాలన ప్రజల జీవితాల్లో అమూల్యమైన మార్పులు తెచ్చింది. ఆయన సంకల్పమే నేడు మనకెంతో బలమిచ్చే మార్గదర్శకం. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ఆయన చూపిన మార్గంలోనే మేము కొనసాగుతాము" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం అభివృద్ధి కోసం ఆనాడు రాజశేఖర రెడ్డి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్కలత నరసింహులు , ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా...

### పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్స్ విడుదల చేయాలి.

### తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి ని కేటాయించాలి

### పెండింగ్లో ఉన్న మిస్కాస్ పోటిక్ చార్జీలను విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్



పెద్దపల్లి ,సెప్టెంబర్. 2: (లోకల్ గైడ్)పెండింగ్ స్కాలర్షిప్ ఫీజురియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ రోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్,జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని,తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి నీ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ తో సంబంధం లేకుండా విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మిస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి ఒక విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.తక్షణమే విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని కట్టించాలని,పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల ఎస్సీ ఎస్ఎంఎస్ కాలేజ్ హాస్టల్ ను వెంటనే ప్రారంభించాలని, డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థులకు కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యుడు ఆదిత్య నాయకులు నరేష్,అభి, అక్షయ, శ్రావ్య, మానస విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రతీకార చర్యలా

### నాగర్ కర్నూల్ మాజీ ఎం ఎల్ ఎ మర్రి జనార్దన్ రెడ్డి



మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఈ సందర్భంగా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలి అని వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే%ౌ%ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసం ఇలాంటి అసమర్థ పాలనలో కాళేశ్వరం పైన కుట్ర చేస్తోందికాళేశ్వరం అంటే 3 బ్యారేజ్ లు 15 రిజర్వాయర్లు 21పంప్ హౌస్ లు 203 కిలోమీటర్ల సొరంగం 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ 141 ల స్టోరేజ్ ఇంత పెద్ద ప్రాజెక్టు లో ఒక్క బ్యారేజీలోని 3పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్ట్ పోయినట్టా.?రాష్ట్రంలో మిషన్ భగీరథ నీళ్ళు



ఇచ్చినందుకు కెసిఆర్ మీద సిబిఐ కేసు పెడుతున్నారా?%రైతు బంధు,రైతు భీమా,24 గంటల కరెంటు,ఇచ్చినందుకు కెసిఆర్ మీద సిబిఐ కేసు పెడుతున్నారా..?కాలేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదు అది అందులో ఒక భాగం చంద్రబాబు మెప్పు కోసం కాలేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్ర కి తీసుకెళ్లే కుట్ర జరుగుతుంది కాళేశ్వరాన్ని సిబిఐ కి అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును ఎండబెట్టడమేఅక్కడేమో రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే - ఇక్కడేమో రేవంత్ రెడ్డి సిబిఐ కి కాలేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం జరుగుతుంది.కాలేశ్వరం మొత్తం 94 వేల కోట్ల ఖర్చు అయితే ఒక లక్ష కోట్లు అవినీతి అనడానికి సిగ్గుండాలి.!మేడిగడ్డకు సుమారుగా 150 నుండి 200 కోట్ల రిపేరు ఖర్చు అవుతుంది అది కూడా మేడిగడ్డ నిర్మించిన కంపెనీ నే భరిస్తుందని చెప్పినా ఎందుకు రిపేరు చేయటం లేదు.?అసెంబ్లీలో మా బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు అయినా సరిగ్గా సమాధానం చెప్పలేక సి.బి.ఐ కి అప్పచెప్పారు.!ఘోష్ కమిషన్ కూడా చెప్పింది రిపేర్ చేయాలి అనిఒక్క బ్యారేజ్ రిపేరు చేస్తే మిగతా ప్రాజెక్టు అంత ఓకే అని కదా అర్థంతెలంగాణ తెచ్చుకుందే నీళ్ల కోసం..ఇప్పుడు అదే నీళ్ళు ఆంధ్రాకి తరలుస్తూ మనం గోసపడే రోజులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తుంది.నాడు కేసిఆర్ రైతులకు యూరియా బస్తాలు ఇస్తే నేడు రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు బస్తాలు మోసుకుపోతుండు ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ప్రతీకార చర్యలా అని ప్రశ్నించారునాగర్ కర్నూల్ లో రైతులు రేవంత్ రెడ్డి రావాలి,కలెక్టర్ రావాలి అని డిమాండ్ చేస్తున్నారు కనీసం నాగర్ కర్నూల్ లో %మీూా,మీూజ% ఉన్నాడు అని రైతులు గుర్తిస్తారు ఎందుకంటే వాళ్ల వల్ల ఏం కాదు అని రైతులు రేవంత్ రెడ్డి రావాలి,కలెక్టర్ రావాలి అని డిమాండ్ చేస్తున్నారు రైతులకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక ఈరోజు రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారు అని మండిపడ్డారు నాగర్ కర్నూల్ లో తండ్రి చాటు ఎవరైనా పోయి సమస్యల గురించి అడిగితే నాకు తెలియదు పప్పా కు తెలుసు అని తప్పించుకుంటున్నాడు అని ఆరోపించారు..ప్రజలంటే,రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమలేదు తక్షణమే రైతులకు కావాల్సిన యూరియా అందించాలి లేకుంటే రాబోయే రోజుల్లో పార్టీ తరుపున పెద్దఎత్తున ఉద్యమాలు చేసి ప్రభుత్వం మెడలు వంచుతాం అని అన్నారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుల

## బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణి



కామారెడ్డి ,లోకల్ గైడ్ : ఇటీవల వరదలకు గురైన కామారెడ్డి పట్టణంలోని బాధితులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం నిత్యవసర సరుకులను అందించారు. అదేవిధంగా రాజంపేట మండలంతో పాటు వరద ప్రభావానికి గురైన రాజంపేట బాధితులకు నిత్యవసర సరుకులు అందించాలని ఆర్డీవోను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన సంభవించిన వరద ప్రభావానికి గురైన కుటుంబాలను ఆదుకోవడంలో భాగంగా ఇప్పటికే తాత్కాలిక నష్టపరిహారం అందించడం జరిగిందని అన్నారు . అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు దుప్పట్లు, చెద్దర్లు, చీరలు, బియ్యం,,పప్పులు తదితర నిత్యవసర వరుసరకులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డిఓ వీణ, తాసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## భూమి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:దరఖాస్తులు పెండింగ్లో ఉండడం వల్ల కలెక్టర్ అసహనం భూ భారతి రెవెన్యూ గ్రామ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్లో లేకుండా చూడాలి, ప్రభుత్వ సూచనలు ప్రకారం చర్యలు తీసుకోవాలిరెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారం రైతులకు భరోసా కల్పించేందుకు కృషి,భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన చేసి ప్రతి దరఖాస్తును శాశ్వత పరిష్కారానికి రెవిన్యూ అధికారులు దరఖాస్తులను పెండింగ్లో లేకుండా చర్యలు వేగవంతంగా చేపట్టాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.మంగళవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల తాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతు సదస్సులో వచ్చిన భూ భారతి దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. మండలంలో మొత్తం 652 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు కేవలం 82 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమయ్యాయని, మిగతా దరఖాస్తులు ఎందుకు పరిష్కారం కాలేదో అందుకు గల వివరాలను తాహసిల్దార్ తో అడిగి తెలుసుకున్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచినందుకు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......... ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా ప్రతి సామాన్య రైతులకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారంలో అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును శాశ్వత పరిష్కారానికి రెవిన్యూ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూ భారతి కొత్త ఆర్. ఓ. ఆర్ 2025 చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.తాహసిల్దార్ కార్యాలయానికి సమస్యల పరిష్కారానికై వచ్చే ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ పందు నాయక్, కృష్ణాజి, అనిల్, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు

## కన్నకూతురి కంటే పార్టీ భవిష్యత్తు ముఖ్యమని నిరూపించిన కేసీఆర్

-పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం..ఏం రవి యాదవ్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరగకుండా కఠినమైన నిర్ణయం తీసుకున్న కేసీఆర్ ధైర్య సాహసాలను హృదయ పూర్వకంగా స్వాగతిస్తున్నాం. కొద్ది రోజులుగా కవిత చేసే పనుల వలన పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందనే సమయం లో పార్టీ క్రమశిక్షణను కాపాడేందుకు ఆయన చూపిన కఠినత సరియైన నిర్ణయమని రవి యాదవ్ అన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీగా నిలిచిన బీఆర్ఎస్కి 60 లక్షల మంది కార్యకర్తలు, నాయకులు అండగా ఉన్నారు. వీరి భవిష్యత్తు కోసం కన్నకూతురి నైనా పక్కన పెట్టడం ద్వారా పార్టీ కంటే ఎవరూ పెద్ద వారు కాదని కేసీఆర్ మరోసారి నిరూపించారు. తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని గతంలోనే ప్రకటించిన కేసీఆర్ అదే మాటకు కట్టుబడి ఈనాడు పార్టీకి న్యాయం చేశారు.ఆనాడు తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి సిద్ధమైన నాయకుడు కేసీఆర్, ఈనాడు పార్టీ కోసం కన్నబిడ్డను కూడా వదులుకున్న అపూర్వ నాయకత్వం ప్రదర్శించిన పార్టీ అదినేత కేసీఆర్ అని రవి యాదవ్ అన్నారు

## ప్రసాద్ మృతి నాకు వ్యక్తిగతంగా తీరని లోటు...

హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే,

బీజేపీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).గరిడేపల్లి మండలం కొత్తగూడెం మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ అంత్యక్రియల్లో , హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకంటి ప్రసాద్ అకాలమరణం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు అన్నారు. కొత్తగూడెం గ్రామ అభివృద్ధి కి ప్రసాద్ నిరంతరం శ్రమించారు, ఒక మంచి మిత్రుడిని కోల్పోయిన బాధ ఉన్నది అన్నారు.వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు.



# పేద ప్రజల సంక్షేమ కోసం వైఎస్ఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టాడు

వైయస్సార్ ను స్ఫూర్తిగా తీసుకొని పార్టీ శ్రేణులు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి.

మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).పేద ప్రజల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశాడని అన్నారు. వైయస్సార్ ను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన ఆశ సాధన కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నాయకులు కత్తుల కోటి, కూసుకుంట్ల రాజిరెడ్డి,చిట్ల వెంకటేశం, మధుసూదన్ రెడ్డి, శ్యాంసుందర్, గాదరి రవి, దొంతినేని నాగేశ్వరరావు, కిన్నెర అంజి, యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పెరిక అంజయ్య, పాదం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో.......

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని బుధవారం యూత్ కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నల్గొండ మున్సిపాలిటీలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, మాజీ సర్పంచ్ దొంతినేని నాగేశ్వరరావు, పాదం అనిల్ కుమార్,గాదరి రవి, పెరిక అంజయ్య, పెరిక హరి ప్రసాద్ (చిట్టి), బోరిగం రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం శుభారంభం...

మంత్రులు దామోదర రాజనర్సింహ,

పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ ప్రధాన అతిథులు..



మహబూబాబాద్ లోకల్ గైడ్: మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు, విద్యాసంస్థల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ అమలవుతోందని చెప్పారు. జిల్లాకు ఇప్పటికే 18 టన్నుల యూరియా చేరిందని, ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి అదనపు యూరియా కోటా సాధించేందుకు మంత్రివర్గ బృందం త్వరలో ఢిల్లీ వెళ్లనుందని వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించడం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతామని స్పష్టం చేశారు....

## 19వ వార్డులో అన్నదాన కార్యక్రమం.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). నలగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టణంలోని 19 వ వార్డులో... పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి. మాజీ కౌన్సిలర్ లు కొండూరు సత్యనారాయణ, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి.. స్థానిక నాయకులు వింజమూరు లక్ష్మణ్ కొంగల సతీష్ ల తో పాటు స్థానిక నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సీఎం.ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ ఏర్పాట్ల పర్యవేక్షించిన టిజిఐడీసి చైర్మన్ మువ్వా,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె...




అశ్వారావుపేట లోకల్ గైడ్ ఈనెల 3 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా




నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించడానికి వచ్చుచున్న సందర్భంగా హెలిపాడ్,సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించి,పోలీస్ బందోబస్తు,వీఐపీల ప్రోటోకాల్,ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేసిన టిజిఐడీసి ఛైర్మెన్ మువ్వా విజయబాబు,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ,పొంగులేటి క్యాంపు ఆఫీస్ ఇంఛార్జి దయాకర్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పొంగులేటి,మువ్వా మరియు జారె అభిమానులు పాల్గొనడం జరిగింది...

## తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై దర్యాప్తు చేయడానికి సిబిఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నాం

అవినీతి సొమ్ములో వాటా తేలనందుకే కవిత తిరుగుబాటు

బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి.



( లోకల్ గైడ్ షాద్ నగర్ )గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో వేలకోట్లలో అవినీతి జరిగిందని, కేసును సిబిఐకి అప్పగించి సమగ్ర దర్యాప్తు జరిపించాలని మొదటి నుంచి భారతీయ జనతా పార్టీ పోరాడగా ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం స్పందించి కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లకు పైగా ప్రజాధనాన్ని వృధా చేసి, అధికార దాహంతో లక్షల కోట్ల అవినీతి సొమ్మును అందిన కాడికి దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టిన కల్వకుంట్ల కుటుంబంపై సిబిఐ వేగవంతమైన దర్యాప్తు చేసి దోచుకున్న సొమ్మును తిరిగి ప్రజా ఖజానాకు మళ్ళించాలని అన్నారు. దోచుకున్న అవినీతి సొమ్ము పంపకాలలో తన వాటా తేలనందుకే కల్వకుంట్ల కవిత పార్టీపై, కుటుంబంపై ఎదురు తిరిగారని పేర్కొన్నారు. అతి తొందరలో బీఆర్ఎస్ కనుమరుగు కానుందని అన్నారు.

## చిన్నారుల భరతనాట్య ప్రదర్శనకు ముగ్ధుడై

-చిన్నారును సన్మానించిన..భేరి రామచందర్ యాదవ్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): గచ్చిబౌలి డివిజన్ లోని నేతాజీనగర్ కాలనీలోని ఏకదంతా వినాయక మండపంలో చిన్నారులు భరతనాట్యం ప్రదర్శించారు. గురువు రేఖ శిష్యులు తొలిసారిగా గజ్జ కట్టి గణనాథుని సమక్షంలో ఘనంగా ప్రదర్శన ఇవ్వగా, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పిల్లలను క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లి దండ్రులు, గురువుల మీద ఉంది. పిల్లలు భరతనాట్యం నేర్చుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇవ్వాలని ఆశిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళాలు, సోదరులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను చప్పట్లతో అభినందించారు

## విఘ్నేశ్వరుని నామస్మరణతో విజయం సిద్ధిస్తుంది

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

పలు వినాయక మండపాలలో పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాలు పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ కొత్తూరు)విఘ్నేశ్వరుని నామస్మరణతో విజయం సిద్ధిస్తుందన్నారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి.షాద్ నగర్ పట్టణంలోని పలు కాలనీలలో మరియు కొత్తూరు తండా వినాయక మండపాలలో పూజా మరియు అన్న ప్రసాద కార్యక్రమాలలో పాల్గొన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాండురంగ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ పిల్లి శారదా శేఖర్,జూపల్లి కౌసల్య శంకర్,శ్రీనివాస్ గౌడ్,మానస యాదగిరి,పాలమకుల చెన్నయ్య,కొత్తూరు కౌన్సిలర్ సోమ్లా నాయక్,మాదారం నర్సిములు గౌడ్,



నాయకులు రఘునాథ యాదవ్,ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్,చీపిరి రవి యాదవ్,అల్లాడ శేఖర్,నందారం అశోక్,ఉడుత శ్రీను,బిక్షపతి,మురళి యాదవ్,దినేష్ సాగర్,శివ చారి చెరుకు శివ,పాండు,పిల్లి సాయి,రవి,రామ్ నగర్ లడ్డు,గోపాల్ గౌడ్,వెంకటేష్,రాము, సాయి,శివ,రవి నాయక్, అంజి నాయక్,గుట్ట రాజు,అన్వారీ రాజు,రాజు ముదిరాజ్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

- నల్లగొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



నార్కట్ పల్లి, సెప్టెంబర్ 2 ( లోకల్ గైడ్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం రిజర్వాయర్ ప్రదాత, వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా,నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య,వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, యాదవ సంఘం అధ్యక్షులు నల్లబోతు సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె నరేందర్ రెడ్డి, సోమనబోయిన యాదయ్య,శిరసనవాడ వెంకన్న, మైల యాదయ్య, మోదుగు శేఖర్ రెడ్డి, బొడిగె స్వామి, చిరుమర్తి అశోక్, చిరుమర్తి నర్సింహా,మైల అంజయ్య,పల్లె రామాంజయ్య, పల్లె వెంకట్ రెడ్డి,సోమనబోయిన నర్సింహా, సోమనబోయిన లింగయ్య, సోమనబోయిన నర్సింహా (పెద్దగొల్ల),కొంపల్లి సైదులు, బింగి శ్రీను, సోమనబోయిన స్వామి,సోమనబోయిన నాగరాజు, సోమనబోయిన లక్ష్మణ్, సోమనబోయిన మధు, సోమనబోయిన సందీప్, సోమనబోయిన యాదగిరి, సోమనబోయిన మహేష్, సోమనబోయిన వెంకన్న,కోమటి రెడ్డి మురళి, కుక్కల వెంకన్న,చిరుమర్తి వెంకన్న, గూడూరు కృష్ణా రెడ్డి, కొండ అనిల్, మానుపాటి నర్సింహా, మైల అంజయ్య,సోమనబోయిన శ్రీను,చిరుమర్తి నర్సింహా,చిరుమర్తి కోటేష్, మేడి కృష్ణయ్య,పొట్టపంగి స్వామి,%ంఎ% హుస్సేన్, షేక్ మహబూబ్ అలీ,చాడ రాజురెడ్డి, విశ్వనాధుల గణేష్,బింగి సాయిరాం, దామేర వెంకటయ్య, పెండేల కుమార్, బొప్పని నర్సింహా,మేక రుద్రారెడ్డి,దామేర కొండయ్య నిమ్మల స్వామి,కొంపల్లి బాలరాజు,చెన్నారపు అంజయ్య,జంపు నర్సింహా, బత్తుల,సాయి, కొంపల్లి సాయిచరణ్, వెంకట్ తరుణ్, మోదుగు యశ్వంత్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి, పున్న రాఘవేంద్ర, చెరుపల్లి గోపిక్రిష్ణ, గంజి రాజేష్, కట్టమళ్ళ ప్రవీణ్ రెడ్డి, వల్కి నిఖిల్, షేక్ అశ్రఫ్, కట్టమళ్ళ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జిన్నారం కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

-బీసీ రిజర్వేషన్ 42 శాతం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం

-మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ అసెంబ్లీ ఆగస్టు 31న బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా కీలక బిల్లులు ఆమోదించడం చారిత్రక మలుపుగా నిలిచింది. ఈ సందర్భాన్ని పురస్కరించు కుని సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కార్యకర్తలు స్వీట్లు పంచుకుని ఆనందం పంచుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బీసీ హక్కుల కోసం కృషి చేసింది అని, సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆ పోరాటం ఫలించి 42శాతం రిజర్వేషన్ సాధ్యమైంది. ఇది సామాజిక న్యాయానికి నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డైరక్టం బాధ్యతలు చేపట్టిన తిరుమలరావు



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):జనరల్ మేనేజర్(ఈ&ఎం) సిహెచ్‌పిగా పనిచేస్తూ సింగరేణి సంస్థ డైరక్టర్(ఈ&ఎం)గా నియామకమైన ఎం.తిరుమలరావు మంగళవారమున సింగరేణి ప్రధాన కార్యాలయము లోని డైరక్టర్(ఈ&ఎం) ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భముగా అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, సిఎంఓఏఐ అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, డైరక్టర్(ఈ&ఎం) తిరుమలరావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గణపతి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన

మహబూబాబాద్ టౌన్

బి ఆర్ ఎస్ యూత్ జనరల్ సెక్రెటరీ రామరాజు యాకన్న



మహబూబాబాద్, ప్రతినిధిలోకల్ గైడ్ :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 20వ వార్డ్ లోని పత్తిపాక డైమండ్ యూత్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని సన్నిధిలో అన్నదానం నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామరాజు యాకన్న విచ్చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ విఘ్నాలకు అధిపతి విగ్నేశ్వరున్ని భక్తి శ్రద్ధలతో పూజించుకొని భగవంతుని ఆశీర్వాదం పొందాలని తెలుపుతూ, యువత మత్తు పదార్థాలకు, వ్యసనాలకు బానిసగా మారకుండా, అన్ని రంగాలలో ముందుండి ప్రతిభ కనబరచాలని సూచిస్తూ, ప్రజలందరూ సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవనం గడపాలని గణనాథున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్ కృష్ణ లవన్ రంజిత్ రాము హరి శోభన్ వేణు, కొండ విక్రమ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## దళితులు ప్రతిఘటన ఉద్యమాలకు సిద్ధం కావాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్లో జరిగిన దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వస్తున్నటువంటి దళిత వాయిస్ మాసపత్రికను విడుదల కార్యక్రమంలో ఎం .బాల నరసింహ ముఖ్య అతిథిగా పాల్గొని స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన నేటికీ దేశంలో దళితులపై దాడులు,కుల వివక్ష, అంటరానితనం ఇంకా కొనసాగుతున్నాయని దళితులపై జరుగుతున్న దాడులపై తక్షణమే ప్రతిఘటన పోరాటాలు ప్రారంభించాలని వారు అన్నారు అదేవిధంగా దేశంలో సమానత్వం,సామాజిక హోదా,ఆత్మగౌరవం పొందాలంటే దళితులు వాటిని పోరాటాల ద్వారానే సాధించుకోవాలని ఎవరో వాటిని మనకు ఇస్తారనే భ్రమలను మానుకోవాలన్నారు. సామాజిక కవి ఎదిరపల్లి కాశన్న మాట్లాడుతూ దళిత వాయిస్ మాస పత్రిక దళితులలో సామాజిక చైతన్యం, తీసుకువచ్చే విధంగా ఉండాలని దళిత ఉద్యమాలకు ఈ పత్రిక ఒక దిక్సూచిగా మారాలని పేర్కొన్నాము ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్మ భరత్, బండి లక్ష్మీపతి, బి.ఎం.పి పార్టీ జిల్లా నాయకులు గడ్డం విజయ్, డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు చిన్నపాగ శ్రీను, శివ కృష్ణ, శివశంకర్, రాము, రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరంపై సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటు

ఘోష్ నివేదికను పక్కనపెట్టి సిబిఐ కి అప్పగించడంలో ఆంతర్యం ఏమిటి?

తెలంగాణ అపర భగీరథుడు కేసీఆర్ ని బదునాం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

పల్లె ప్రజలకు మంచినీళ్లు ఇచ్చింది తప్పా?

బీడు భూములకు సాగునీళ్లు ఇవ్వడం నేరమా?

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రజలంతా కేసీఆర్ ని తలుస్తున్నారు, ఇది కేసీఆర్ గొప్పతనం

రాష్ట్ర అభివృద్ధిని మర్చిపోయి రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపిన నేతపై నిందలు వేయడం కాంగ్రెస్ కే చెల్లింది

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దిక్కుమాలిన రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మండిపాటు

షాద్ నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

కాళేశ్వరం ప్రాజెక్టును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగట్టిన నేతలు

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసనలు తెలిపిన గులాబీ శ్రేణులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ బీడు భూములకు సాగునీళ్ళు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ కేసు వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం షాద్ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసనలు తెలిపిన అనంతరం మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఘోష్ కమిటీ నివేదికను పక్కనపెట్టి, కేవలం కేసీఆర్ ను బదునాం చేయాలనే ఉద్దేశంతో, దిక్కుమాలిన, కుట్రపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన తెలంగాణ ప్రాంతం కేసీఆర్ పాలనలోనే ప్రగతి వైపు నడిచిందని చెప్పారు. పల్లె ప్రజలకు తాగునీలు ఇవ్వడం తప్పా? బీడు భూములకు సాగునీలనివ్వడం నేరమా? రైతులకు రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను అందించడం మోసమా ? అని ప్రశ్నించారు. దేశంలోని ఎక్కడలేని విధంగా రైతు సంక్షేమం కోసం, రైతు బాగు కోసం నిరంతరం శ్రమించి కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల వంటి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన గొప్ప నేత, తెలంగాణ అపర భగీరథుడు కెసిఆర్ అనే విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీని కాదని, రాజకీయ సిబిఐకి అప్పగించడం దేనికి నిదర్శనమో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి చేయించిన కమిటీ పైనే వాళ్లకు నమ్మకం లేదని, నివేదికలో ఎలాంటి అక్రమాలు జరగలేదని విషయం తేలిపోవడంతో ఏం చేయాలో తోచక సిబిఐ కి అప్పగించారని, ఈ తరహా చర్యలు తెలంగాణ రైతంగాన్ని అవమానపరచడమేనని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలకు కనీస అవగాహన లేదని, బ్యారేజీలు, కాలువలు, ఆయకట్టు, రిజర్వాయర్లు, తూములు, ఎత్తిపోత, టీఎంసీలు, క్యూసెక్కులు, వరద జలాలు, నిఖర జలాలు, మిగులు జలాలు, నదులపై తెలంగాణ హక్కు వంటి అంశాల పైన కాంగ్రెస్ నేతలకు కనీస జ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం,



సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయ తత్వంలను తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారని, సరైన సమయంలో సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు. నెల రోజుల నుంచి తెలంగాణ రైతులు ఎరువుల కోసం హరిగోస పడుతున్న కనీస చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ చూపని రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఆలోచన చేస్తారా? అనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ సహకార యూనియన్ చైర్మన్ రాజవరప్రసాద్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, రాజ్యలక్ష్మి, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, పీఎసీఎస్ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణపతికి భక్తిశ్రద్ధలతో మహిళల కుంకుమార్చన



జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ) :-జనగామ ప్రెస్టన్ కాలనీ లోని శ్రీ సిద్ధివినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి కుక్కుమార్చన పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించినారు.



కార్యక్రమం లో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆది పూజ్యుడు గణపతికి ఇష్టమైన పూజా కార్యక్రమాలు నిర్వహించి అందులో భాగంగా కుంకుమార్చన జరిపించి రుచికరమైన ప్రసాదాలతో స్వామివారికి నైవేద్యం అర్పించి తదనంతరం అన్న ప్రసాద వితరణ చేసినారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యంగా కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయంగా జరిపినందుకు గాను కార్యక్రమం లో పాల్గొన్న మహిళల అందరికి ఉత్సవ కమిటీ వారు కృతజ్ఞతలు, మరియు అభినందనలు తెలిపారు

## ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



వరంగల్ ( లోకల్ గైడ్ ): ప్రజలు అందించే ఫిర్యాదు లపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వర్ధన్నపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం రోజున వర్ధన్నపేటలో గల కోణారెడ్డి చెరువును పరిశీలించి ఆ తరువాత పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు.



ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, %జజుచీూ% విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో వేస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ,వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య , సిఐ శ్రీనివాస్ రావు , ఎస్ఐలు సాయిబాబు, రాజు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు

## చందానగర్ లో ఘనంగా గణేశ్ చతుర్థి వేడుకలు

-ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిర్యాల ప్రీతం





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని చందానగర్ లో గణేశ్ చతుర్థి వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు యలమంచి ఉదయ్ కిరణ్ గణపతి పూజలో పాల్గొని, విఘ్నేశ్వరుని ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిర్యాల ప్రీతం, సభ్యులు ఘనంగా స్వాగతించి, శాలువాతో సత్కరించి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసారు.

## కడియాల కుంట తండా రోడ్డుకు మరమ్మత్తులు

భారీ వర్షాలకు గుంతల మయంగా మారిన రోడ్డు

బండ్ల శివ బాబు సహకారంతో

మాజీ సర్పంచ్ బుజ్జిరాజు నాయక్ రోడ్డు కు మరమ్మతులు



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా ప్రధాన రోడ్డు గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతల మయంగా మారడం జరిగింది. నిత్యం వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గమనించిన కడియాల కుంట తండా తాజా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ మరియు పరమేశ్వర పౌల్ట్రీ యజమాని బండ్ల శివ బాబు సహకారంతో రెడీమిక్స్ పోయించి రోడ్డు పై ఏర్పడిన గుంతలను సరి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుద్ధి రాజు నాయక్ తో పాటు గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. దేవేందర్




లోకల్ గైడ్, గండిపేట్ : ఈనెల 26న జరిగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. దేవేందర్ అన్నారు. మంగళవారం శంషాబాద్ సిద్ధాంతి లోని బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్లో టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ డివిజన్ స్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షులు అలమనేటి గోపాల్ అధ్యక్షతన జరిగింది. యూనియన్ డివిజన్ కార్యదర్శి ఇలిటం బుచ్చన్న గత సమావేశాల నుంచి నేటి వరకు జరిగిన కార్యక్రమాలపై కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. సభ్యుల అందరి అభిప్రాయాలు తీసుకుని జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెడరేషన్ సభ్యులందరూ హోదాలతో సంబంధం లేకుండా మహాసభలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ మూడవ మహాసభలు మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్నాయని అన్నారు. జిల్లా కమిటీ సూచించిన విధంగా రాజేంద్రనగర్ డివిజన్ కమిటీ సభ్యులు ముందుకు కదలాలన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి జర్నలిస్టులకు ప్రభుత్వాలు చేసిన లబ్ధి ఏమీ లేదన్నారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ, ఉద్యోగ భద్రత వృత్తి గౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యదర్శి బుచ్చన్న మాట్లాడుతూ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులను తూచా తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. డివిజన్ అధ్యక్షులు ఏ. గోపాల్ మాట్లాడుతూ చర్చించిన అంశాలను వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారు కె. యాదయ్య, కోశాధికారి భానుమూర్తి, , ఉపాధ్యక్షులు పి. నర్సింహ యాదవ్ , సహాయ కార్యదర్శులు యాదగిరి, మద్దూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి రాచమల్ల జ్ఞానేశ్వర్, పి. విక్రమ్ కుమార్ , విజయ్ కుమార్, పి. శ్రీకాంత్ గౌడ్ , సుధీర్ కుమార్, కిట్టు ప్రసాద్, హరీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్‌పేట్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించు కుని హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మాదినగూడ శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు, అన్నప్రసాదం నిర్వహించారు. బీజేపీ హఫీజ్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అభ్యర్థి బోయిని అనూష మహేష్ యాదవ్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, స్థానిక బీజేపీ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. అనంతరం అనూష మహేష్ యాదవ్ పలు వినాయక మండపాలను సందర్శించారు. అనూష మహేష్ యాదవ్ మాట్లాడుతూ..ప్రతి ఇంటా విఘ్నేశ్వరుని కటాక్షం ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని, చేపట్టే పనులు విజయవంతం కావాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సురేష్ కురుమ, కుమార్, శంకర్, ఆంజనేయులు, దినేష్, శ్రీనివాస్ యాదవ్, కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

## బీసీ రిజర్వేషన్ 42% చరిత్రలో నిలిచిపోయే ఘట్టం

### ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



తుర్కపల్లి,సెప్టెంబర్ 2( లోకల్ గైడ్)బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం పట్ల కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య ల ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం రాహుల్ గాంధీ మాట ఇచ్చారని, దానిని ముఖ్యమంత్రి ఆమోదించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. అనంతరం సంబరాలు నిర్వహించి స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు పనగట్ల సుదర్శన్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, సీనియర్ నాయకులు ఎలగల వెంకటేశ్వర్లు, గడ్డమీది నిఖిల్ గౌడ్ ,సోమల వెంకటేష్, మారగోని ప్రవీణ్, పవన్, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల ఫైనల్ ఓటర్ జాబితా విడుదల చేసిన ఎంపీడీవో



తుర్కపల్లి ,సెప్టెంబర్ 2( లోకల్ గైడ్)గ్రామపంచాయతీ ఎలక్షన్లో 2025 కు సంబంధించి తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీలోని 266 వార్డులకు ఎన్నికల నిర్వహణకై గ్రామపంచాయతీ ఫైనల్ ఓటర్ జాబితాను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి మంగళవారం విడుదల చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ 266 పోలింగ్ స్టేషన్లో 27,977 ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 13,846,మహిళలు 14,131 మంది ఉన్నారని, తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో కూడా ఫైనల్ ఓటర్ లిస్ట్ విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దంతూరి వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ జె. వినోద్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనంతరెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, కార్యాలయ సిబ్బంది ఇమ్రాన్, ప్రసన్న పాల్గొన్నారు

## గచ్చిబౌలి, గుల్మోహర్ పార్క్‌లో ఘనంగా నవరాత్రి వేడుకలు

### -పూజలో పాల్గొని, అన్నప్రసాదం వడ్డించిన..రవి యాదవ్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్, గుల్మోహర్ పార్క్ లార్రీ గణేశ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గణపతి బాప్పా ప్రతిమను విశేషంగా అలంకరించగా, భక్తులు భారీగా తరలి వచ్చి దర్శించుకున్నారు.అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ రెడ్డి, వారి టీమ్ ప్రత్యేక ఆహ్వానంతో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గణనాథుడి ఆశీస్సులు అందుకుని, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించి అందరి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో రాజు రెడ్డి, కే.ఎన్.రాములు, స్వామీనాథ్, మల్లేష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, సాయి నందన్ ముదిరాజ్, గంగాధర్ గౌడ్, వడ్డే శ్రీనివాస్, శంకర్, పవన్, దివ్య తదితరులు పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు.

## గిరిజనులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా చేరేలా

## అధికారులు కృషి చేయాలి.

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.




నిర్మల్ : లోకల్ గైడ్ :గిరిజనులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా చేరేలా అధికారులు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు.మంగళవారం పట్టణంలోని టీఎన్జీవో హాల్ లో ఆధికర్మయోగి పథకం పరిధిలో మూడు రోజులపాటు జరిగే బ్లాక్ మాస్టర్ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా సంక్షేమ పథకాల లబ్ది చేకూరేలా అధికారులు కృషి చేయాలనీ ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు గిరిజనులకు అందినప్పుడే ఆర్థిక, సామాజిక ప్రగతి సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, సిపిఓ జీవరత్నం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



## నూటొక్కటి శాతం

## ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన కొత్తగూడెం ఏరియా

### కొత్తగూడెం ఏరియాలో ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి : లోకల్ గైడ్ :కొత్తగూడెం ఏరియా 2025-2026 ఆర్థిక సంవత్సరం ఆగస్టు నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 10.41 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 10.51లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 101% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినదని, అదే విధముగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి ఆగస్టు నెల వరకు 57.75 లక్షల టన్నులకు గాను 59.21 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 103% శాతం ఉత్పత్తి లక్ష్యం సాధించామని, రోడ్డు రైల్ ద్వారా 12.75 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని, అదే విధముగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి ఆగష్టు నెల వరకు 65.78 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినదని, నూతనంగా అనుమతులు వచ్చిన వీకే ఓసీ ప్రాజెక్ట్ పనులు అతి త్వరలో ప్రారంభిస్తామని కొత్తగూడెం ఏరియా జీఎం ఎం షాలేం రాజు పత్రిక ప్రకటనలో భాగంగా తెలియజేసారు.

## ప్రచురణార్థంమంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు ...... రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్

### అధికారులు లబ్ధిదారులకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలి

### కూసుమంచి,ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్దిదారులతో ఇంటరాక్ట్ అయిన హౌజింగ్ ఎండి





ఖమ్మం జిల్లా, లోకల్ గైడ్:-జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్దిదారులతో ఇంటరాక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో నిర్మాణంలో ఉన్న కె. ఉమ, సిహెచ్. సునీత, వెంకటమ్మ, ఆండాలమ్మ, లలిత, వెంకటరమణమ్మ ల ఇందిరమ్మ ఇండ్లను, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.లబ్దిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు.అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివో లు రామచందర్, శ్రీదేవి, అధికారులు, తదితరులు ఉన్నారు..

## పరిపాలన చెయ్యడం చేతకాక తప్పుడు ఆరోపణలు

### కెసిఆర్ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు...మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ జరపాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ అశ్వారావుపేట రింగ్ రోడ్డు సెంటర్లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అశ్వారావుపేటలోని రింగు రోడ్డు సెంటర్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి, బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల దండలు వేసి నివాళులర్పించి ఖమ్మం రాజమండ్రి హైవేపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలను కడుపున పెట్టుకొని పరిపాలన చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా కెసిఆర్ తీర్చిదిద్దారని, మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చెయ్యలేక పరిపాలన చేతకాక ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో ప్రజలను డైవర్ట్ చేయడంకోసం అపరభగీరథుడు కెసిఆర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయడమే పనిగా కాంగ్రెస్ నాయకులు పెట్టుకున్నారని, తెలంగాణ రాష్ట్ర హెలికాప్టర్ ను సంబంధం లేని వ్యక్తి కోసం పక్క రాష్ట్రాలకు పంపే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ మొహం పెట్టుకొని ఆరోపణలు చేస్తున్నారో ఆలోచించుకోవాలని, మేము కమిషన్ లు ఇవ్వలేము సారు అంటూ సెక్రటేరియట్ లో ధర్నాలు జరిగిన సంఘటనలు ఎవరి ప్రభుత్వంలో జరిగాయనేది కూడా ఆలోచించుకోవాలని, ప్రాజెక్ట్ ల వల్ల ఎంతో మందికి మంచి జరిగిందని, మా నియోజకవర్గానికి వస్తే పెద్దవాగు ప్రాజెక్ట్ పనులు చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలనే సోయి లేదనీ, అశ్వారావుపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన పనులు పూర్తి చెయ్యడం చేత కాదు కానీ పనులు చేసిన నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేయడం ఒక్కటే వచ్చని, ఒక పక్క రాహుల్ గాంధీ సిబిఐ అనేది బీజేపీ పార్టీకి తొత్తులా వ్యవహరిస్తుందని అంటుంటే అదే పార్టీ ముఖ్యమంత్రి మాత్రం సీబీఐ మీద ప్రేమ వెదజల్లుతున్నాడని. సిబిఐ అంటే కాంగ్రెస్, బిజెపి ఇన్వెస్టిగేషన్ అని, ఎన్నికలు వస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి బిజెపి సహాయంతో కావాలని కెసిఆర్ ను బద్నాం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, కాంగ్రెస్ మరియు బీజేపీ వాళ్ళవి అన్ని డ్రామాలేనని, పార్టీకి కొట్లాట కొత్తేమీ కాదని కెసిఆర్ జోలికొస్తే సహించేది లేదంటూ కాంగ్రెస్ నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరరావు, సున్నం నాగమణి, వగ్గెల పూజ, భూక్యా ప్రసాద్, యుఎస్ ప్రకాష్ రావు, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు వెంకన్న బాబు, దొడ్డ రమేష్, జూపల్లి రమణ రావు, అంకత ఉమా మహేశ్వరరావు, దారా యుగంధర్, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, సంకా ప్రసాద్, సంపూర్ణ, నరసింహం, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి, చిట్టూరి ఫణీంద్ర, గుడవర్తి వెంకటేశ్వరరావు, గోవిందు, మోటూరు మోహన్, బిర్రం వెంకటేశ్వరరావు, అబ్దుల్ జిన్నా, జలగం వాసు, రావుల శ్రీను, యార్లగడ్డ శ్రీను, గాజుబోయిన ఏసు బాబు, బలుసు గోపి, వెంపాటి భారత్, పాకనాటి శ్రీను, వర ప్రసాద్, వీర రాజు, బుడే, చీకటి రామయ్య, తాళం సూరి, జక్కుల రాంబాబు, బుజ్జి బాబు, నవీన్, వంశీ, పాశం ప్రసాద్, రెడ్డిమల్ల నాగయ్య, రమేష్, అశ్విన్, శేషాద్రి, వెంకమ్మ, తాండ్ర యుగంధర్, పుట్ట సత్యం, మద్దెల పుల్లారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు. .



## గిరిజనులను చైతన్య పరిచి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్




భద్రాచలం సెప్టెంబర్ 2(రన్ న్యూస్)ఏజెన్సీ మారుమూల దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు ఆది కర్మయోగి అభియాన్ పథకంలో భాగంగా సేవ, సంకల్ప, సమర్పణ అనే నినాదంతో వివిధ శాఖల అధికారులు గిరిజనులను చైతన్య పరిచి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్, ఇతర శాఖల అధికారులు, మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ మాస్టర్ శిక్షకులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం విజయవంతం అవ్వడానికి మండల్ లెవెల్ శిక్షకుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల్ లెవెల్ శిక్షకులకు పలు సూచనలు ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతాలలో నివసించే గిరిజన కుటుంబాలు వారి ఆచారాలు, వారి జీవన శైలి, పద్ధతులు చాలా పురాతనంగా ఉంటాయని, ఆ గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలు అందించడానికి గ్రామంలోనీ గిరిజన యువకులు మరియు మహిళల సహాయంతో గ్రామములో ఇంటింటికి మరియు పొలాల గట్ల వెంబట తిరిగి సమస్యలు తెలుసుకుని వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. గ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించాలని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయం, లఫ్లీ వుడ్, ఫారెస్ట్ మంచినీరు, మేకల పెంపకం, మునగ చెట్ల సాగు, అంగన్వాడి మరియు పాఠశాల భవనాలు, జీవిత బీమా, ఆది సురక్ష బీమా వంటి పథకాలు గిరిజనులకు తెలియజేసి కావలసిన వారికి అక్కడే దరఖాస్తులు రాయించుకొని పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో మాస్టర్ ట్రైనర్స్ చెప్పింది ప్రతి అంశం మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ శిక్షకులు శ్రద్ధగా విని గ్రామములో తప్పనిసరిగా అమలు చేయాలని, గ్రామంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం ఫోటో కవరేజ్ వీడియో కవరేజ్ తప్పనిసరిగా చేయాలని అన్నారు గిరిజనుల సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు ప్రతి శాఖ అధికారి నిర్లక్ష్య వైఖరి కనబరచకుండా ప్రత్యేక శ్రద్ధతో అమలుచేసి ప్రతి ఒక్క గిరిజనులకు లబ్ధి చేకూరేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ పి ఓ రాహుల్ మాట్లాడుతూ సెంట్రల్ మరియు స్టేట్ గవర్నమెంట్ ద్వారా విడుదల అయ్యే సంక్షేమ పథకాలు గిరిజన గ్రామాలలో అమలవు తున్నాయని, ఈ పథకాలు గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు అందించి వారి సంక్షేమానికి దోహదపడుతున్న అధికారులు గిరిజనులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని, ఈ పథకాలు ప్రతి గిరిజనులకు అందించి వారి జీవనోపాధికి మరియు సంక్షేమానికి లబ్ధి చేకూరేల మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ ఆది కర్మయోగి అభియాన్ అనే కొత్త కార్యక్రమం అమల్లోకి తీసుకువచ్చిందని, ఈ పథకాలు గ్రామములో విస్తృతంగా అమలు చేయడానికి ప్రత్యేకంగా కొన్ని శాఖలను గుర్తించి వారికి స్టేట్ లెవెల్ లో శిక్షణ ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, ఫారెస్ట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, రూరల్ వాటర్ డిపార్ట్మెంట్ శాఖల అధికారులు గ్రామాలలో చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఇక్కడ మూడు రోజులు శిక్షణ అందిస్తారని, శిక్షణ తీసుకున్న అధికారులు ఈనెల 9, 10 తేదీలలో గ్రామాలలో పర్యటించి గ్రామంలోని ఎన్జీవోస్ సహకారంతో వ్యక్తిగత మరియు కమ్యూనిటీ పరంగా బెనిఫిట్స్ గురించి గిరిజన ప్రజలకు తెలియజేసి వారి సంక్షేమానికి పాటుపడే విధంగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి ముందుకు తీసుకొని పోవాలని ఆయన అన్నారు.ఆది కర్మయోగి అభియాన్ పథకం మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్న 19 మండలాలలోని 130 గ్రామాలలో పగడ్బందీగా అమలయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలతో పాటు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద గ్రామాలలో బ్లాక్ లెవెల్ అధికారులు చేపట్టవలసిన కార్యాచరణ గురించి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిడబ్ల్యూఓ స్వర్ణలత లేనినా, డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఏవో సున్నం రాంబాబు,జిల్లా మాస్టర్ శిక్షకులు మధువన్, మాధవరావు, జస్వంత్ ప్రసాద్, సంతోష రూపా, సలీం మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆదినేత ఆదేశాలను

### -శిరసావహిస్తాం..మిద్దెలమల్లారెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం తీసుకున్న నిర్ణయాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ శ్రేణులు హర్షిస్తున్నాయి.పార్టీ అధినేత, తొలి సిఎం కేసీఆర్ పార్టీ ప్రయోజనాల కోసం తన స్వయానా కుమార్తె కల్వకుంట్ల కవితని సస్పెండ్ చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా ఇలాగే కఠిన చర్యలు తప్పవని ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసింది. పార్టీ ఉన్నత నాయకులు మాట్లాడే ప్రతి మాట ప్రజలపై, కార్యకర్తల మనోభావాలపై ప్రభావం చూపుతుంది. ఆ బాధ్యతను మరింత జాగ్రత్తగా నిర్వర్తించాలి. ఇటీవలి కాలంలోఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించాయని పార్టీ భావించి సస్పెన్షన్ నిర్ణయం తీసుకోవడం సముచితం.ఈ నిర్ణయాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ శ్రేణులు స్వాగతిస్తున్నాయి. ఇకపై ఎవరైనా పార్టీ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని పార్టీ నాయకులు కార్యకర్తలని కోరారు.

## అత్యాచారం కేసులో

## నిందితుడికి 20 ఏళ్లు కఠిన కారాగార జైలు శిక్ష

### -సైబరాబాద్ డిసిపి క్రైమ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ గచ్చిబౌలి అత్యాచారం కేసులో నిందితుడు స్వగత్ కుమార్ భోయ్ (42 ఏళ్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, హైటెక్ సిటీ) కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 2009 నుండి వివాహం చేసుకుంటానని నమ్మించి బాధితురాలిని శారీరకంగా వాడుకున్నాడు. 2017లో మరొకరితో పెళ్లి చేసుకోబోతున్నాడని తెలిసి ప్రశ్నించగా బాధితురాలు, ఆమె కుటుంబాన్ని బెదిరించాడు. ఈ కేసును గచ్చిబౌలి పోలీసులు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం రంగారెడ్డి జిల్లా పదమూడవ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి ఎల్‌బీ నగర్ కోర్టు తీర్పు ఇచ్చింది. నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, 5 వేల ఒక వంద జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి 2 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది

# గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయం వద్ద మహా అన్నప్రసాదం



జనగామ జిల్లా.లోకల్ గైడ్ (ప్రతినిధి):- జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమం. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో. మంగళవారం రోజు అన్న ప్రసాదం చేయడం జరిగింది. అన్నదాతలు, ఎల్లమల్ల సుధాకర్ వారి దంపతులు, కొండ వీరేశం వారి దంపతులు,అలబోయిన సంతోష్ వారి దంపతులు, ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ. కార్యకర్తలు గుడిసెని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్పోజు నవీన్ కుమార్, గట్టు దామోదర్,గట్టు రమేష్, శివ కుమార్, లింగమూర్తి , మంచి కట్ల రాజేష్, శంకర్ ప్రసాద్.బాబురావు, సత్తయ్య, గోగికర్ శివాజీ , సిరిమల్ల అనిల్, బొల్లం నరేష్ కట్కూరి రామకృష్ణ, మిట్ట తదితరులు పాల్గొన్నారు

# మాట నిలబెట్టుకున్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## 7వ వార్డులో రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

## హర్షం వ్యక్తం చేస్తున్న మహిళామణులు

## హాజరైన కాంగ్రెస్ నేతలు, కాలనీ వాసులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )మహిళా మణులకు మాటిచ్చారు.. రేషన్ పరేషాన్ తీరుస్తానని.. నేడు ఆ మాట నెరవేర్చుకుంటున్నానని, వారి అభీష్టం మేరకు 7వ వార్డులో నూతన రేషన్ దుకాణాన్ని అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్నగర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 7వ వార్డులోని న్యూ భాగ్యనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని మంగళవారం ఉదయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలకు రేషన్ బియ్యం అందజేశారు. అంతకుముందు కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ కొప్పునూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో మహిళలు, కాలనీ వాసులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వార్డు అభివృద్ధి లక్ష్యంగా ఏడవ వార్డులో పర్యటించిన నాకు స్థానిక మహిళలు ఎదుర్కొంటున్న రేషన్ కష్టాలను వివరించారని, వారి కష్టాలను తీరుస్తానని మాట ఇచ్చానని, ఆ మాటను నేడు నెరవేర్చుకుంటూ రేషన్ దుకాణాన్ని అందజేయడం జరిగిందని ఆయన మీడియాకు వివరించారు. గత పది ఏళ్లలో గత ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందన్నారు. ప్రజలు తీవ్ర అవస్థలు తీర్చడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత అని, ప్రజల సమస్యలను తీర్చడంలోనే నిజమైన ఆనందం ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం సమస్యలను తీర్చడంలో ముందుంటానని, కాలనీలోని అవసరాలను మీ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కొప్పునూరి ప్రవీణ్ ద్వారా తెలియజేయొచ్చు అని ఆయన మహిళలకు సూచించారు. వార్డు అభివృద్ధికి సుమారు 4 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, మరింత అభివృద్ధి కి మరిన్ని నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అగనూరు విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, కద్మూర్, సుదర్శన్, కాలనీవాసులు మంచిరేవుల అశోక్, కుమ్మరి శ్రీశైలం, కంతయ్య, దాసరి నరేష్, విఘ్నేష్, వినోద్, డీసీఎం రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్...

- నిరసనగా భారీ స్థాయిలో రోడ్డెక్కిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- కాళేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు, అక్రమ కేసులు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖమ్మం జెడ్ పి సెంటర్లో బిఆర్ఎస్ భారీ నిరసన, ధర్నా, రాస్తారోకో

ఖమ్మం: లోకల్ గైడ్:ఖమ్మం, నవంబర్ 2 : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్



రెడ్డి కమిషన్ల పేరుతో, ఎంక్వైరీలతో కాలయాపన చేస్తూ బీఆర్ఎస్ను బద్నాం చేస్తే ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని, అదేవిధంగా సిబిఐ పేరుతో బిజెపి-కాంగ్రెస్ లు కుట్రచేసి మా అగ్రనేత కెసిఆర్ ను టచ్ చేస్తే చూస్తూ ఊరుకోమని బిఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు ఆర్.జె.సి. కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, టేకులపల్లి ఎఫ్.ఎస్.సి.ఎస్ చైర్మన్ బి.రెడ్డి నాగచంద్రారెడ్డి లు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు నిరసన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం ఖమ్మం జెడ్.పి సెంటర్లో పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో రోడ్డెక్కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్.. అంటూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళ్లు పోరాడి సాధించిన గౌరవం కెసిఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్లు పాలించినా తలాపున గోదారి పారుతున్న తెలంగాణ రైతులకు నీటి చుక్క ఇవ్వలేదు కానీ కేసీఆర్ రైతుల కోసం ప్రాణం పెట్టి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టను నిర్మించారన్నారు. ఆ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రారంభ దశ నుండే కుట్రలు చేస్తోందన్నారు. ఇప్పుడు సీబీఐ పేరుతో కేసీఆర్ ని టార్గెట్ చేయడం చూస్తే బీజేపీ%-%కాంగ్రెస్ కలసి తెలంగాణపై దాడి చేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రజలు వీరి కుట్రలను ఏ మాత్రం సహించరు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నాం" అని హెచ్చరించారు. ఈ సందర్భంగా పి.సి. గోష్ ఇచ్చిన నివేదికను చించి చెత్త బుట్టలో వేశారు. కొద్దిసేపటికే పోలీసులు బలవంతంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి టూ టౌన్, వన్ టౌన్, 3 టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్ నగర కార్పొరేటర్లు మక్బూల్, దాదే అమృత, అల్లా రోస్లీనా, తోట గోవిందమ్మ, రామారావు, శీలంశెట్టి రమా వీరభద్రం, కూరాకుల వలరాజు, దండా జ్యోతి రెడ్డి, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, బుర్రి వెంకట్, పసుమర్తి రామ్మోహన్, తోట ఉమారాణి వీరభద్రం, ముక్కాల కమల రాజేష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్, మాజీ మంత్రి అజయ్ కుమార్ పిఎ కిరణ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, పి ఆర్ టి యు కార్మిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పండుగల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

## తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి భారీ ఎత్తున గృహప్రవేశాలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు



ఇల్లందు : లోకల్ గైడ్:మంగళవారం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పండుగ వాతావరణంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన బెండలపాడులో సామూహిక గృహప్రవేశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ప్రారంభోత్సవం రాష్ట్రంలో చారిత్రాత్మకంగా నిలిచిపోనుందని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు కట్టిస్తామని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు నిదర్శనమే ఈ సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు అని స్పష్టం చేశారు. బుధవారం సీఎం పర్యటనను నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ కార్యదర్శి జాఫర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ పాషా, మండల రాము, చిల్లా శ్రీనివాస్, పెద్దినేని హరినాథ్ బాబు, మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ల పంపిణీకి సర్వం సిద్ధం చేయాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :ఈనెల 6న లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ల పంపిణీకి సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్ లో స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ (శనివారం) రోజున రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డబుల్ బెడ్ రూమ్ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్నందున అన్ని హంగులతో ఏర్పాట్లను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బ్లాక్ లో నీరు, విద్యుత్తు సదుపాయాలతో పాటు పారిశుధ్య పనులు చేపట్టి గృహాలను తోరణాలతో అందంగా అలంకరించా లన్నారు. పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులును చేపట్టాలని, అన్ని గృహాలకు కలరింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. మంత్రి వచ్చే మార్గంలో రోడ్లకు మరమ్మతు పనులను చేపట్టాలని సూచించారు. రూ.85 కోట్లతో పరమాల శివారులో నిర్మించిన 1275 గృహాలలో 715 గృహాలను పూర్తిచేసి, ఎంపికైన లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదగా పట్టాలను అందించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారుల కుటుంబ సభ్యులను ఆహ్వానించాలని సూచించారు. సమావేశం అనంతరం క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణాలను శాసనసభ్యులు, సంబంధిత అధికారులతో కలిసి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. హెచ్ 3 బ్లాక్ లో మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరిసరాల వద్ద జెసిబి లతో శుభ్రం చేయించి అందంగా తీర్చి దిద్దాలన్నారు. సభాస్థలితో పాటు పార్కింగ్, భోజనాల ఏర్పాట్లకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఆర్డీఓ అలివేలు, విద్యుత్ శాఖ ఏస్.ఈ. శ్రీనివాస్ రెడ్డి, డి ఈ తిరుపతిరావు పంచాయతీ రాజ్ ఎస్.ఈ. దామోదర్, డి లక్ష్మన్న, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు సకాలంలో యూరియా అందించలేని సీఎం రేవంత్ రెడ్డిని మణుగూరు రాకుండా అడ్డుకోండి

## న్యూ డెమోక్రసీ నేత ముసలి సతీష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్ :కాంగ్రెస్ పాలనలో కడుపు నింపే రైతుకు సకాలంలో యూరియా అందించలేని సీఎం రేవంత్ రెడ్డిని మణుగూరు రాకుండా అడ్డుకోండని న్యూ డెమోక్రసీ నేత ముసలి సతీష్ అన్నారు. అమ్ముడు పోతున్న పాలకులు అవినీతిగా దోచుకునే ప్రతినిధులు యూరియా కొరకు రైతులు పడుతున్న ఆవేదనలు మీకు చీమ కుట్టినట్టుగా కూడా అనిపించడం లేదాఅని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ సూటి ప్రశ్నవేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్లపై వరసల్లో నిలబడి సోమ్మసిల్లీ పోతున్న రైతన్నల బాధలు, చావులు కనబడుట లేదా అని అన్నారు. యూరియా దొరక ఉక్కిరి బిక్కిరి అవుతున్న రైతన్నలను చూసి గుండె తరుక్కు పోవడం లేదా, ఎన్నో ఆశలతో సాగు చేసుకుంటున్నా భూముల్లో పండించిన పంటలకు యూరియా లేని కారణంగా చేతికి రాదేమో పంట అని దిగులుతో రైతన్నలు పురుగుల మందు తాగే పరిస్థితి కనబడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు కనపడుటలేదా రైతుల కష్టలు చూసి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని, రైతుల కష్టాలు చూడలేని ఈ ప్రభుత్వాలకు ఈ పాలకులకు రైతు ఉద్యమాలతో బుద్ధి చెబుతామని ఆయన అన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని బాధించే మీ కాంగ్రెస్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిచ్చే విధంగా రైతు ఉద్యమాలు కొనసాగిస్తామని, రైతులు అన్యాయంగా ఏ పాలకుడు మీద పెత్తనం చేయట్లేదు మోసం పోవడం తప్ప మోసం చేయడం చేతగానీ వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ప్రపంచంలో అది రైతే నని, ప్రభుత్వంకు రైతుల మధ్యలో కావాల్సింది సమరం కాదు సకల సమస్యలకు శాంతియుతంగా పరిష్కారం కావాలని, యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నలకు సకాలంలో యూరియా అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం మన్నారు. లేని యెడల టీఆర్ఎస్ ప్రభుత్వంకు ఏ గతి ఐతే పడుతుందో కాంగ్రెస్ ప్రభుత్వంకూడా అదే గతి పడుతుందని తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులకు 50వేల టన్నుల మెట్రిక్ యూరియాని సరఫరా చేస్తానని ప్రగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మణుగూరు స్థానిక ఎలక్షన్ లో ఓట్లు అడగడానికి వస్తున్నాడు కార్పొరేట్ ప్రైవేట్ సంస్థలకు అమ్ముడుపోతూ రైతుల బ్రతుకులతో చలగాటం ఆడుతూ రైతులకు కత్తి కట్టినట్టుగా వ్యవహరిస్తున్నాడు రైతులతో కత్తి కట్టిన ఏ ప్రభుత్వం కూడా నిలిచినట్టు, చరిత్రలో గెలిచినట్టు లేదు రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం అయినా ఏ పాలకులైన కాలగర్భంలో కలిసి పోవాల్సిందే అని న్యూ డెమోక్రసీ పార్టీగా తెలియజేస్తున్నామన్నారు.

# జాతీయ బీసీ దళ్ కార్యదర్శి పొనుగంటి సందీప్

## -ఆధ్వర్యంలో వినాయకుని మంటపంలో అన్నదానం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జాతీయ బీసీ దళ్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి పొనుగోటి సందీప్ ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ కాలనీ సి.బ్లాక్‌లో గణనాథుడి అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానాన్ని సేవాభావంతో అందించారు.ఈ సందర్భంగా సందీప్



మాట్లాడుతూ..అన్నదానం మహా పుణ్యధానం. వినాయక నవరాత్రి ఉత్సవాలలో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు, ముఖ్యంగా శ్రీరాంనగర్ కాలనీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వినాయకుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్. రామరాజు, ఎన్.గోపాల్ రెడ్డి, వి.రామకృష్ణ, డి.లావరాజు, ఫోటోగ్రఫీ సంఘం నాయకులు గణేష్ యాదవ్, ఔదేశ్ నారాయణ, జర్నలిస్టు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ శాఖల పనితీరుపై సమీక్ష, నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం



నాగర్ కర్నూల్ జిల్లా లోకల్ గైడ్ :మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వనమహోత్సవం, వరదలు నష్టాలు, సీజనల్ వ్యాధులు, పారిశుధ్యం, నీటి సరఫరా, రెవెన్యూ పన్ను వసూళ్లు (డిమాండ్ వసూళ్లు), భవన నిర్మాణ అనుమతి, భూమి క్రమబద్ధీకరణ పథకం రోడ్లు డ్రెయిన్ల నిర్మాణం, వీధి దీపాలు, జంతు జనన నియంత్రణ కేంద్రం, ఫిర్యాదులు, పలు అంశాలపై శానిటేషన్ ఇన్స్పెక్టర్,రెవెన్యూ విభాగం అన్ని విభాగాల మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం సమీక్ష సమావేశం నిర్వహించినారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ తదితర ఒక్కో విభాగం వారీగా అమలవుతున్న కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దేవ సహాయం మాట్లాడుతూ మున్సిపల్ శాఖలతో సమావేశం నిర్వహించి అన్ని విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది తమ విధులు పట్ల మరింత చురుకుదనం కనబరిచి ప్రజా సేవల నాణ్యతను పెంచాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత మున్సిపాలిటీల అధికారులను ఆదేశించారు. ఆర్థిక వనరులను బలోపేతం చేసేందుకు ఆస్తి పన్ను, నీటి చార్జీల వసూళ్లు సమర్థవంతంగా జరగాలని ఆయన ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులను మాత్రమే కాకుండా పలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పన్ను బకాయిలను కూడా పూర్తిగా వసూలు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో బిల్ కలెక్టర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటి, వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి డిమాండ్ మేరకు పన్నులు వసూలు చేసి నివేదిక సమర్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రణాళిక కింద చేపట్టిన పలు అభివృద్ధి, శానిటేషన్ పనులు నిర్ణీత గడువులో పూర్తి అవుతున్నాయో లేదో పర్యవేక్షణ చేయాలని, అధికారులు స్థాయివారీగా నివేదికలు సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ (%ఖుఎశీబ్ =వస్త్రబశ్రీఖుతీఱయ్‌ఱశీఅ ూష్ట్రవవఎవ%) కింద రుసుములు చెల్లించిన పౌరులకు త్వరితగతిన ప్రొసీడింగ్స్ అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ విధంగా ప్రజలకు విశ్వాసం కల్పించి, అభివృద్ధి పనులపై నమ్మకం పెంచాలని చెప్పారు. పారిశుధ్యంపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని కలెక్టర్ అన్నారు. ప్రతిరోజూ ఉదయం వేళల్లో శానిటరీ ఇన్స్పెక్టర్లు, పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విధుల్లో ఉండి, పక్కాగా హాజరు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి చెత్త సేకరణ సమర్థవంతంగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. రోడ్లపై చెత్త పేరుకుపోకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలపరచాలని సూచించారు.తాగునీటి సరఫరా అంశంలో ఎక్కడా కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. అవసరమైతే ట్యాంకర్ సౌకర్యాలు, అదనపు నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగంలో కొనసాగుతున్న పనులు ఏ దశలో ఉన్నాయో ఖచ్చితంగా సమీక్షించి త్వరగా పూర్తి చేయాలని చెప్పారు.మున్సిపల్ విభాగాలు ప్రజా సేవలందించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పన్నుల వసూళ్లు, నీటి సరఫరా, శానిటేషన్, భవన అనుమతులు, అభివృద్ధి పనులు వంటి ప్రతి అంశంలో సమర్థతతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ దేవ సహాయం స్పష్టం చేశారు.

# హిమాయత్ సాగర్ లో దూకి ఒక యువకుడు ఆత్మహత్య

రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): రాజేంద్రనగర్ హిమాయత్ సాగర్ జలాశయం లోకి దూకి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అందరూ చూస్తుండగానే ఆ యువకుడు హిమాయత్ సాగర్ లోకి దూకిన యువకుడికి ఈత రాకపోవడంతో నీళ్లలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. అయితే రాపిడో మోటార్ సైకిల్ ను బుక్ చేసుకొని హిమాయత్ సాగర్ కు చేరుకొన్నాడు. కాగా ఆ యువకుడు ఉప్పర్ పల్లి హ్యాపీ హోమ్స్ కాలనీకి చెందిన ఆరిఫ్ గా గుర్తించారు. మృతదేహాన్ని వెలికి తీసేందుకు ఎన్ డి ఆర్ ఎఫ్ గా గుర్తించారు. ఈ ఆత్మహత్యను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే సంఘటన చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలతో మృతదేహాన్ని వెలికి తీసేందుకు కృషి చేస్తున్నారు. అయితే గత కొంత కాలంగా ఆరిఫ్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిసింది. ఆసుపత్రి ఖర్చులు పెట్టుకొనే స్థోమత లేకనే ఈ బలవ్మరణానికి పాల్పడి నట్లు అనుమానం. కేసు నమోదు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఐక్యంగా జరుపుకోవాలి

## : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, సెప్టెంబర్ 2, లోకల్ గైడ్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఐక్యంగా జరుపుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. లక్ష్మీనగర్ కాలనీ ఫేస్2 వీర్ సావర్కర్ యూత్ అసోసియేషన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆయన దర్శించుకున్నారు. స్వామి వారి పూజకు హాజరైన ఎమ్మెల్యేను అసోసియేషన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వీర్ సావర్కర్ యూత్ సభ్యులు బర్కల హరీష్ రెడ్డి, చిందం అజ య్, హర్ష, కిరణ్ గౌడ్,వగ్గు కార్తీక్,వగ్గు సాయి తేజ, ధీరజ్, వెంకట్, మిట్ట పల్లి రాకేష్ గౌడ్, నిఖిల్ గౌడ్, రాహుల్ గౌడ్, యశ్వంత్ గౌడ్, సాయిచరణ్, అవినాష్, శివ, అప్పాల జశ్వంత్, రోహిత్, సంతోష్, రాకేష్, సాయినాథ్, కాలనీ వాసులు వగ్గు మురళి కృష్ణ, వగ్గు చంద్రశేఖర్ రావు, ప్రతాప్ రెడ్డి, మిట్టపల్లి విజయ్ గౌడ్, కుమార స్వామి, శ్రీనివా స్ ఋషి, వర్మ, అప్పాల శ్రీని వాస్, జయకుమార్, రవి, దినకర్,హరిబాబు, కిరణ్, బాలాజీ, యాదగిరి, కాలనీ మహిళలు శ్రీదేవి, పద్మ, యాదలక్ష్మి, సరళ, మనీల, కవిత, పద్మ, సుమలత, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర కిట్ల పంపిణి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని బొల్లారం మున్సిపల్ పరిధిలోని 20 కుటుంబాలకు సుమారు రూ.52 వేల విలువైన నిత్యావసర వస్తువుల కిట్లను పంపిణి చేశారు. వినాయక నవరాత్రుల పురస్కరించుకొని ఆశ్రి సొసైటీ ప్రతి సంవత్సరం నిర్వహించే సేవా కార్యక్రమాల లో భాగంగా ఈ పంపిణీ చేపట్టింది. ఈ సందర్భంగా కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ..వరుసగా 9 రోజుల పాటు సమాజ సేవలో భాగంగా కార్యక్రమాలు నిర్వహించడం ఆశ్రి సొసైటీ ప్రత్యేకతగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్స్ ప్రపూర్ణ రెడ్డి, రామ్‌కిశోర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి తో పాటు మాజీ కౌన్సిలర్స్ టీ.సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు యాదగిరి, రత్నం, బీరప్ప తదితరులు పాల్గొన్నారు

# నేడు సీఎం రాకకు భారీ బందోబస్తు ఏర్పాట్లు

## ఎస్పీ డీ జానకి




మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 2 ( లోకల్ గైడ్ )మూస పేట మండలం వేముల గ్రామంలో ఎస్ జి డి ఫార్మా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రెండవ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ జానకి, మంగళవారం హెలిప్యాడ్, ట్రాఫిక్ నియంత్రణ, సభా ప్రాంగణం మరియు విఐపి రాకపోక మార్గాలను పరిశీలించి, అనంతరం సభా ప్రాంగణంలో విధులు నిర్వహించబోయే అధికారులకు, సిబ్బందికి బందోబస్తు బ్రీఫింగ్ ఇచ్చారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణ, విఐపి రాకపోకలు, భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. సమన్వయంతో ప్రతి విభాగం నందు అధికారులు మరియు సిబ్బంది విధులు నిర్వహించాల్సిన అవసరాన్ని ఎస్పీ ప్రత్యేకంగా సూచించారు.ఈ కార్యక్రమానికి మొత్తం 956 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు ఎస్పీ పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 02 (కల్వకుర్తి) కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామానికి చెందిన లస్కర్ శ్రీను నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ కాటన్ మిల్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు ,మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య మాజీ ఉపసర్పంచ్ మైహిబూబ్ వెంకట్ రెడ్డి నిరంజన్ రామస్వామి పరుశరాములు లక్ష్మణ్ జంగయ్య జంగయ్య యాకూబ్ పాషా కాజా ఆంజనేయులు తదితరులున్నారు

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ ట్రస్ట్ ఆర్థిక సాయం

### మాజీ జెడ్పీ టీసీ దశరథ్ నాయక్



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 02 (కల్వకుర్తి) కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ముందుగా మండలంలోని కొండ్రిగాని బోర్డ్ తండాలో ఇటీవల మృతి చెందిన సభావత్ భీమ్లి కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించగా మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్ 10500 రూపాయల ఆర్థిక సాయం అందించారు.అనంతరం సలార్పూర్ గ్రామంలో సోమవారం మృతి చెందిన జంగయ్య కుటుంబాన్ని పరమర్శించి. అనంతరం జంగయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. జంగయ్య కుటుంబానికి ట్రస్టు ద్వారా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన నెనావత్ లక్కి కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా 5000 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ సువాలి పంతు, మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్ ,గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు, మాజీ వార్డు సభ్యులు బాబా, శ్రీను నాయకులు హరిచంద్, శ్రీను, మున్యా, బాలు, పాండు, తావు, వెంకటయ్య, చంద్రు, బావోజి, సేవ్య, వెంకటేష్, శరత్, వినోద్, గణేష్, నరేష్, నాజం, లక్య, రమేష్, సిలారి, శ్రీధర్, గోబ్రు, మున్యా, చందు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ చిత్ర పటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 02 (కల్వకుర్తి) వెల్దండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువ లేమని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, పుల్లయ్య,కిష్టల్,యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, అభిమానులు పాల్గొన్నారు.

## పండుగల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

### తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి భారీ ఎత్తున గృహప్రవేశాలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు



ఇల్లందు : లోకల్ గైడ్:మంగళవారం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పండుగ వాతావరణంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన బెండలపాడులో సామూహిక గృహప్రవేశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ప్రారంభోత్సవం రాష్ట్రంలో చారిత్రాత్మకంగా నిలిచిపోనుందని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు కట్టిస్తామని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు నిదర్శనమే ఈ సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు అని స్పష్టం చేశారు. బుధవారం సీఎం పర్యటనను నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ కార్యదర్శి జాఫర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ పాషా, మండల రాము, చిల్లా శ్రీనివాస్, పెద్దినేని హరినాథ్ బాబు, మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## దేశిదారు మద్యం రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్....

### 63వేల నిషేధిత దేశిదారు మద్యం స్వాధీనం...

### జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్..





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు అక్రమ మద్యం దేశీ దారు రవాణా చేస్తున్న ఇద్దరితో పాటు,వీరికి సహకరిస్తున్న మరొకరిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర నుండి కాగజ్‌నగర్‌కు అక్రమ మద్యం తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం తక్షణమే కాగజ్ నగర్ బస్టాండ్ ప్రాంతంలో ఎంహెచ్34ఎఎ1706 కారును తనిఖీ చేయగా ప్లాస్టిక్ సంచుల్లో ప్యాక్ చేసి ఉంచిన1వేయి50 90ఎంఎల్ దేశీదారు మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారని,ఈ మద్యం విలువ సుమారు 63వేలు ఉంటుందని తెలిపారు.ఈ మేరకు నిందితులువిశాల్,దినేష్ మిత్ర,జె శ్రీకాంత్ లను కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఆపరేషన్‌లో టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్,కానిస్టేబుల్ లు రమేష్,దేవేందర్ పాల్గొన్నారని తెలిపారు.జిల్లాలో అక్రమ కార్యకలాపాలు,మద్యం రవాణా,విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### పట్నాపూర్‌లో జూదరులపై పోలీసుల దాడి....

### 11మంది అరెస్ట్,8వేల100 స్వాధీనం

జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్నపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న11మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఎస్ఐ గోదరి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం విశ్వసనీయ సమాచారం మేరకు పట్నపూర్ శివారులో కొంతమంది జూనియర్లు పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు దాడి చేసి వారి వద్ద నుండి 8వేల100నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిందితులపై గేమింగ్ ఆక్ట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్య ను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలి

- పోటీ సెంటర్లను రద్దు చేయాలి
- కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఆపాలి లేనిచో ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తాం
- తెలంగాణ అంగన్వాడీ యూనియన్ సిఐటియు డిమాండ్

సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మైపాల్

తెలంగాణ అంగన్వాడి టీచర్స్ ఎల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు కె నర్సమ్మ





వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్: వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు,కే నర్సమ్మ అధ్యక్షతన కలెక్టరేట్ ముట్టడి 4గంటల పాటు ఉధృతంగా జరిగింది. వర్షానికి లెక్కచేయకుండా బిస్మించుకొని కూర్చున్న అంగన్వాడీ మహిళలతో పోలీసుల తోపులాటలు ఉధృతంగా జరిగాయి. అంగన్వాడి మహిళలకు చిన్న చిన్న గాయాలు తగిలాయి. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి భారతి, సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, జిల్లా కార్యదర్శి రామకృష్ణ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రీ పై మరి పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలి. విద్య బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు ఇవ్వాలి. విద్యా వాలంటీర్లకు నియమించిన వేతనాన్ని వారికి అదనంగా చెల్లించాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. అదరపు పనులు రద్దు చేయాలి. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి. రాష్ట్రవ్యాపిత పిలుపులో భాగంగా నేడు వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి పోలీసుల తోపులాట ఉధృతంగా జరిగింది. వికారాబాద్ డీఈవో పీఎం విద్య, పోటీ సెంటర్ల కోసం ఈ నెల 1 నుంచి 9తొమ్మిది వరకు నిర్వహిస్తున్న కొత్తవారికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టర్ కార్యాలయం ముట్టడు చేయడం జరిగింది. అధికారులు బయటికి రానిచో పోలీసుల అతి ఉత్సాహంతో తోపులాటలు జరిగాయి మహిళలకు నాయకులకు చిన్న చిన్న గాయాలు తగిలాయి. రాష్ట్ర ప్రభుత్వంనికి కోరుతున్నాం, అంగన్వాడి యూనియన్ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అందించే ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదు. ప్రీ ప్రైమరీ పీఎం విద్య పై నా రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైనది కాదు. ఇది ప్రభుత్వ విద్యను బలపెత్తం చేయకపోగా ప్రభుత్వంలో భాగమైన అతి ముఖ్యమైన ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శరీరక ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్ సమస్తను నిర్వీర్యం చేసేందుకు ఈ విధానం ఉంది. ఎందుకంటే ఆరు సంవత్సరాల లోపు పిల్లల కు కావాల్సింది. విద్య ఒకటే కాదు. విద్య కంటే కూడా పౌష్టికారం అత్యంత ముఖ్యమైనది ఎందుకంటే 70% శారీరక, 90% మెదడు మానసిక అభివృద్ధి వయసులోనే జరుగుతుంది. వయసును బట్టి కావలసిన క్యాలరీల శక్తి గల పౌష్టికాహారం అందించే లక్ష్యంతో 50 సంవత్సరాల క్రితం ఐసిడిఎస్ పుట్టింది. ఆరు సంవత్సరాల లోపు పిల్లల జీర్ణశక్తిని పరిగణలోకి తీసుకొని ఈ ఆహారాన్ని ఐసిడిఎస్ సప్లై చేస్తుంది. ఈ పౌష్టికారాన్ని నిర్లక్ష్యం చేస్తేఆరు సంవత్సరాల లోపు పిల్లలలో శారీరక మానసిక ఎదుగుదల ఉండదు. ఎదుగుదల లేనప్పుడు ఇంగ్లీష్ మీడియం విద్యను నేర్చుకునే తెలివితేటలు కూడా పిల్లలకు రావు. పైగా శారీరక మానసిక అభివృద్ధి జరగకపోతే జీవితాంతం శారీరక మానసిక అంగవైకల్యంతో ఈ పిల్లలు బాధపడవలసి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు తెలంగాణ భావితరాల అభివృద్ధికి ఆటగంగా మారుతుంది. అదే సందర్భంలో ఇంగ్లీష్ మీడియం విద్య అనేది ఇప్పుడు సమాజం యొక్క పరిస్థితులలో చాలా అవసరమని మేము భావిస్తున్నాము. అలా అని ఐసిడిఎస్ను నిర్వీర్యం చేయడం దీనికి పరిష్కారం కాదు. అలా చేస్తే ఒక డిపార్ట్మెంటు బలోపేతం కోసం, మరొక డిపార్టుమెంటును నాశనం చేయడమే అవుతుంది.ప్రభుత్వ విద్య బలపడాలంటే, ప్రైవేట్ విద్యను నిర్వీర్యం చేయాలి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలి. శారీరక మానసిక ఎదుగుదల పర్యవేక్షణతో పాటు ప్రీ ప్రైమరీ పీఎం విద్యను అందించడానికి కావలసిన విద్య ఆరవతతో పాటు అపరమైన అనుభవం ఉన్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు ఉంది అయితే ఈ విద్యకు ఆటంకంగా ఉన్న ఐసిడిఎస్ను సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను వెంటనే రద్దు చేయాలి. విద్య మరియు ఐసిడిఎస్ శాఖలకు ప్రభుత్వం నిధులు పెంచి అన్ని మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ, ప్రైవేటు, విద్య రెండు సమాననే విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి, ఐసిడిఎస్ మరియు ప్రభుత్వ విద్యను బలపరచాలి 50 సంవత్సరాల అనుభవమున్న ఐసిడిఎస్ సంస్థను కాపాడుకుందాం ప్రైవేట్ విద్యకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందిలి అదనపు బీఎల్ఓ డ్యూటీ చేసి రద్దు చేసి, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి ఐసిడిఎస్ను సమస్త ఘాతం చేయాలి ఐసిడిఎస్ను పక్కనపెట్టి ఇతర సంస్థకు ద్వారా ఆయా టీచర్లను నియమించడం వ్యతిరేకిస్తున్నాము రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. లిప్రీ ప్రైమరీ పి యం శ్రీవిద్య ను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి. విద్యా బోధన బాధ్యతను అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఇవ్వాలి. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్కు ఇవ్వాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. ఐసిడిఎస్ను కు సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను రద్దు చేయాలి. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ కాలిపోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను రద్దు చేయనిచో కొత్త దరఖాస్తులు వికారాబాద్ డీఈఓ తీసుకోవడం ఆ పనిచో..%ా% ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ అంగన్వాడి పోరాటానికి మద్దతుగా వచ్చిన సిఐటియూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహిపాల్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, సతీష్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు నర్సమ్మ , భారతీ లక్ష్మి భారతి విజయలక్ష్మి నిర్మల కవిత యాదమ్మ సత్యమ్మ మంజుల, బేబీ, సుజాత ,నర్సింగ్ మ్మ, మనోహర లక్ష్మి భాగ్యలక్ష్మి అండాలు తారాబాయి విజయబాయి లక్ష్మీబాయి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో మంగళవారం సినీ హీరో,ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నియోజకవర్గ నాయకులు మేకల పవన్ కళ్యాణ్,రోడ్డ శేఖర్ ల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా బెల్లంపల్లి 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి ఆదిలాబాద్ జనసేన సీనియర్ నాయకులు ఆవుల సాగర్ హాజరై త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రణయ్,తేజ,అరుణ్,సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజోలు గ్రామంలో గణపతి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజా సేవకుడు మేకల నాగన్న యాదవ్



మహబూబాబాద్ ప్రతినిధిలోకల్ గైడ్ : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం .దగ్గర హనుమాన్ టెంపుల్ యూత్ . ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వరుడి సన్నిధిలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజాసేవకుడు మేకల నాగన్న మాట్లాడుతూ గణపతిఅన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ విఘ్నాలకు అధిపతి విగ్నేశ్వరున్ని భక్తి శ్రద్ధలతో పూజించుకొని భగవంతుని ఆశీర్వాదం పొందాలని తెలుపుతూ, యువత మత్తు పదార్థాలకు, వ్యసనాలకు బానిసగా మారకుండా, అన్ని రంగాలలో ముందుండి ప్రతిభ కనబరచాలని సూచిస్తూ, ప్రజలందరూ సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవనం గడపాలని గణనాథున్ని ప్రార్థిస్తున్నానని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ బిఆర్ఎస్ గుంటక యాదిగిరి మెడికల్ షాప్ సంపత్ సిలువేరు శీను గాలి మల్లికార్జున్ గ్రామ ప్రజలు భక్తులు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## హిందు సాంప్రదాయ పద్ధతిలో గోమాతకు కర్మకాండ...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వాకింగ్ సమయంలో కాల్ టెక్స్ ఫ్లైఓవర్ పక్కన గోమాత శివైక్యం చెంది ఉండడం చూసి బిజెపి నాయకులు మంగళవారం హిందు సాంప్రదాయ పద్ధతిలో స్నానం చేయించి పసుపు కుంకుమలతో అలంకరించి పూడ్చిపెట్టారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు హిందు ఉత్సవ సమితి వ్యవస్థాపకులు కోడి రమేష్,హిందు ఉత్సవ సమితి అధ్యక్షులు కంటెవాడ నగేష్,గోరక్షణ సమితి సభ్యులు గోలి శ్రీనివాస్,సభ్యులు నరసింహ మూర్తి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ఇక్కట్లు



లక్షెట్టిపేట :లోకల్ గైడ్:లక్షెట్టిపేట, సెప్టెంబర్ 2: మండలంలోని రైతులకు సమయానికి యూరియా అందకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజుల నుంచి స్థానిక జెండా వెంకటాపూర్ సహకార సంఘ భవనం వద్ద క్యూ లైన్ పద్ధతిలో యూరియా తీసుకుంటున్నామని తెలిపారు. ఈ రోజు యూరియా కోసం వెళితే రేపు అయితే గాని తమ వంతు రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా రైతుల ఇబ్బందులను అర్థం చేసుకుని సహకార సంఘం అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# కెసిఆర్ పై నిందలు చేసేందుకు కాళేశ్వరం పైన వేసిన పియు గోష్ కమిషన్ పైన భగ్గుమన్న కోట్ పల్లి మండల ప్రజలు

బిఆర్ ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షులు సుందరి అనిల్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:కోట్ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో ధర్నా, నిరసనలు కార్యక్రమాలు నిర్వహించారు.కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలు ఆరోపించిందికాళేశ్వరం ప్రాజెక్టును బీడు భూమిలో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని ప్రశంసించారు.నిరసనలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారుకాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారుప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాలేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని కథలు




సృష్టించి, కమిషన్ల పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందనికాలేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ ది అని కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పియు ఘోష్ కమిషన్ కాదు పీసీసీ కమిషన్ అని ఎద్దేవా చేశారువ్యవసాయాన్ని దండగ అన్న స్థితి నుంచి పండగగా మార్చింది కేసీఆర్ పాలనకేసీఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుందిప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని పరిస్థితి తీసుకొచ్చిందనిఒక్క యూరియా బస్తా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందనిరైతులకు వెంటనే సరిపడా యూరియా సరఫర చేయాలని డిమాండ్ చేశారుఅలాగే రైతు భరోసా, బోనస్, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ డిమాండ్లతో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేసి,వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్. సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. మాజీ ఏఎంసీచేర్మెన్ మహేందర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు. సర్పంచులు. గొడ్డలి మల్లయ్య. రాంచేందర్. వెంకటయ్య. కృష్ణ. మైనార్టీ అధ్యక్షులు హాజీ మస్తాన్. ఎస్సీ అధ్యక్షులు లక్ష్మణ్. ఎస్టి అధ్యక్షులు బాబూనాయక్.యూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి.యూత్ జనరల్ సెక్రెటరీ పూర్చొతం.యూత్ ఉప అధ్యక్షులు. వీరేశం.సోషల్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్. జనరల్ సెక్రెటరీ. మధుసూదన్ రెడ్డి.హుసేన్.గౌరి శంకర్.మల్లేశం. మాజీ సర్పంచు మల్లేశం.మాజీ ఏఎంసీ మాజీ వైస్ చేర్మెన్ మైబూబ్.యువ నాయకులు.అరుణ్.సంతు.అనిల్.దేవాదాస్.మొగులయ్య. బాలేష్.శ్రీనివాస్. కోటపల్లి గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్.అన్ని గ్రామాల అధ్యక్షులు లు సదత్ పటేల్. ప్రభాకర్. ఆనందం. రవి. యాకుబ్. సంగమేష్. అన్ని గ్రామాల అనుబంధం సంఘాల నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు

# కాలేశ్వరం ప్రాజెక్టు ఓ చారిత్రాత్మక ఘట్టం.

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుందరి అనిల్.
- కాళేశ్వరం పైన వేసిన పియు గోష్ కమిషన్ పైన భగ్గుమన్న బిఆర్ఎస్.



లోకల్ గైడ్/ కోట్ పల్లి:కాళేశ్వరం ప్రాజెక్టు ఓ చారిత్రాత్మక ఘటం అని కోట్ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలు అని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా బీడు భూమిలో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని ప్రశంసించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు.ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాలేశ్వరం ప్రాజెక్టుపై,లేనిపోని కథలు సృష్టించి, కమిషన్ల పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పియు ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ కమిషన్ అని ఎద్దేవా చేశారు.వ్యవసాయాన్ని దండగ అన్న స్థితి నుంచి పండగగా మార్చింది కేసీఆర్ అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్,సంర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ఏఎంసి మాజీ చేర్మెన్ మహేందర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, సర్పంచులు...గొడ్డలి ఆమల్లయ్య, రాంచేందర్,. వెంకటయ్య, కృష్ణ,మైనార్టీ అధ్యక్షులు హాజీ మస్తాన్, లక్ష్మణ్, బాబూనాయక్,యూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి,యూత్ జనరల్ సెక్రెటరీ పూర్చొతం, యూత్ ఉప అధ్యక్షులు వీరేశం,సోషల్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్, జనరల్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి,హుసేన్,గౌరి శంకర్,మల్లేశం, మాజీ సర్పంచు మల్లేశం, మైబూబ్,యువ నాయకులు. అరుణ్.సంతు.అనిల్,దేవాదాస్,మొగులయ్య, బాలేష్,.శ్రీనివాస్, శ్రీనివాస్, సదత్ పటేల్, ప్రభాకర్, ఆనందం,రవి,యాకుబ్, సంగమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో బీఆర్ఎస్ నాయకుల ఆందోళన.



నిర్మల్ : లోకల్ గైడ్ :భైంసాలోని శివాజీ చౌక్ లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఆధారంగా కేసీఆర్, హరీష్ రావులపై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ కేసులు పెట్టి కక్షసాధింపు చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదన్నారు. ఇందులో బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు డా. కిరణ్, విలాస్, శ్యామ్ సుందర్, తదితర బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ

దరఖాస్తు చేసుకోవాలి.గుండ్లపల్లి

ఎంపీడీవో కార్యాలయ ఆకస్మిక సందర్శన. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆసరా పెన్షన్ లాంటివి వస్తున్నప్పటికీ ఈ పథకానికి అర్హులని తెలిపారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఒకేసారి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి) ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు.రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లపై సమీక్షించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా మౌలిక వసతులు, ఓటర్లు ,మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై తహసిల్దార్ శ్రీనివాస్ తో మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులన్నింటిని విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవో కు పంపించాలని చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి వంటగదిని,డైనింగ్, పరిసరాలను తరగతి గదులను తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడుతూ వివిధ కూరగాయలు, ఆకుకూరల వల్ల కలిగే ప్రయోజనాల పై వారికి అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజనం నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, అయితే గడిచిన కొన్ని సంవత్సరాల నుండి ఈ పథకం కింద సరైన దరఖాస్తులు రానందున నల్గొండ జిల్లాలో ప్రత్యేకంగా డ్రైవ్ లా నిర్వహించి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 1,2017 నుండి ఇప్పటివరకు కుటుంబ పెద్ద మరణించి ఉంటే ఆ కుటుంబానికి ఒకేసారి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అందుతుందని తెలిపారు. అందువల్ల అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తహసిల్దారులు వారికి వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్డీవోలకు పంపించాలని చెప్పారు.దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, ఎంపీడీవో ఎస్ టి వెంకన్న ,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.

# సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద టీబీజీకేస్ ధర్నా

భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):తెలంగాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్,మిర్యాల రాజి రెడ్డి , ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, జనరల్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నిర్వహించగా,ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు, కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బదవత్ శాంత, వనమా రాఘవ పాల్గొన్నారు. సింగరేణి





సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాలు వెల్లడించడంతోపాటు 35% వాటా ప్రకటించి మరియు పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం అసాధారణ జాప్యం చేస్తున్నది. సింగరేణి సంస్థలో మునుపెన్నడూ లేని విధంగా రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయింది. సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి, కార్మికుల రక్షణ, సంస్థ ఆస్తులను కాపాడుతూ కొత్త బొగ్గు గనులను తీసుకురావడానికి కృషి చేయవలసిన బాధ్యతలను విస్మరించింది. అందుకు విరుద్ధంగా అధికార పార్టీ ఎమ్మెల్యేల కార్యాలయాల వద్ద సింగరేణి అధికారులు పడిగాపులు కాస్తున్నారు. ఇది అత్యంత గర్హనీయమైన చర్య. ఇప్పటికైనా సంస్థ భవిష్యత్తును, కార్మికుల మనోభావాలను గమనించి నడుచుకోవాలని కోరారు. కార్మికుల హక్కులను కాపాడటం, సాధించడంలో గుర్తింపు సంఘం ఏఐటియూసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఘోరంగా విఫలమయ్యాయి. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న యాజమాన్యానికి వంత పాడుతూ కాలక్షేపం చేస్తున్నాయి అన్నారు.

## కార్మికులకు తక్షణమే పరిష్కరించాలని టీబీజీకేఎస్ డిమాండ్

1)వాస్తవ లాభాలపై 35% వాటాను ప్రకటించాలి2)కార్మికులకు ఆదాయపుపన్ను ను రద్దు చేయాలి, అలవెన్స్ లపై ఆదాయపన్ను ను యాజమాన్యమే చెల్లించాలి 3)అనారోగ్య సమస్య లతో మెడికల్ బోర్డ్ కి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలి. 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలి.4)వేలం పాట తో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించాలి.5)సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలను కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, మంత్రులు తక్షణమే ఇప్పించాలని డిమాండ్ .6)మెడికల్,ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలి 7)35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో 10%ప్త% క్లాస్ సర్టిఫికేట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనేఉద్యోగాలు ఇవ్వాలి.8) మారుపేర్లతో పనిచేస్తూ అన్ ఫిట్ అయినా కార్మికుల పిల్లలకు వన్ టైం సెటిల్మెంట్ ప్రకారం ఉద్యోగాలు ఇచ్చి వారిని ఆదుకోవాలి.9)జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ ఉత్తర్వులు ఇచ్చిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ ఫిట్(ఇన్వాలిడేషన్)చేయాలి 10)కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ ని రద్దు చేయాలి. ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలి.ఈ సమస్యల మీద డైరెక్టర్ పా గౌతమ్ పోట్రూ ఐఏఎస్ కు మెమోరాండం ఇచ్చారు.ఈ ధర్నా కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సెంట్రల్ కమిటీ సభ్యులు, బ్రాంచ్ సెక్రటరీలు, బ్రాంచి కమిటీ సభ్యులు, ఫిట్ సెక్రటరీలు, హిట్ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సింగరేణి కార్మికులు డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాపై రైతుల ఆందోళన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల/ మిడ్జిల్ సెప్టెంబర్ 2(లోకల్ గైడ్): రైతులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా యూరియా అన్ని సెంటర్లలో సమానంగా పంచేలా చూడాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జడ్చర్ల పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజలతో మాట్లాడుతున్న సమయంలో పక్కనే ఉన్న రైతు ఆగ్రో కేంద్రం దగ్గర రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రైతుల దగ్గరికి వెళ్లి మాట్లాడారు.రైతుల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మధ్యాహ్నం లోపే యూరియా రేక్ జడ్చర్ల కేంద్రానికి చేరుకుంటుందని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం మధ్యాహ్నం జడ్చర్ల కేంద్రానికి వచ్చిన యూరియా రేక్ ను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ,జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి రైతు కోసం నేను కట్టుబడి ఉన్నానని, యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, ఒక సెంటర్ కి ఎక్కువ, ఇంకో సెంటర్ కి తక్కువ అనే పరిస్థితి జరగదు. ప్రతి రైతుకు సమానంగా, సమయానికి ఎరువులు చేరేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు.అన్నదాత కష్టపడి పంటలు పండిస్తారు. వారికి కావాల్సిన ఎరువులు సమయానికి అందకపోతే పంట నష్టపోతుందన్నారు. అలాంటి పరిస్థితి ఎవరికీ రానీయమని,కలెక్టర్ తో కలిసి అన్ని సెంటర్లలో సమానంగా పంపిణీ జరిగేలా నిఘా పెడతామన్నారు.రైతు కష్టమే ఈ దేశానికి జీవనాధారమని,నా నియోజకవర్గంలోని ప్రతి రైతు ధైర్యంగా పంట పండించుకునేలా నేను ఎల్లప్పుడూ మీ పక్కనే ఉంటానని హామీ ఇచ్చారు.ఎరువుల సరఫరాలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే నన్ను సంప్రదించండని,సమస్యలు తక్షణమే పరిష్కరించబడతాయని" అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రైతులకు ధైర్యం చెప్పారు.అనంతరం ఆగ్రో కేంద్రం 2 దగ్గర కు వచ్చి మళ్లీ రైతులను కలిసిన ఎమ్మెల్యే , రెండు గంటల్లో యూరియా మీ సెంటర్ వద్దకు చేరుతుందని, అందరూ ప్రశాంతంగా ఉండి యూరియా తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి సరిపడా యూరియా అందుతుందని అని స్పష్టంగా తెలిపారు.



# కెసిఆర్ మీద బురద జల్లి సిబిఐ కి కాలేశ్వరం కేసు

కెసిఆర్ మీద ఈగ వాలినా

తెలంగాణ సమాజం బగ్గు మంటుంది మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



జడ్చర్ల/ మిడ్జిల్ సెప్టెంబర్ 2(లోకల్ గైడ్): కెసిఆర్ ని బధునాం చేసి , తెలంగాణను ముంచేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలేశ్వరం ప్రాజెక్టు కేసు సిబిఐకి అప్పగించారని మాజీ మంత్రి చర్లకోల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం జడ్చర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన మహాధర్నా లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, సాధించుకున్న తెలంగాణను ఎంతో అభివృద్ధి పథంలో నడిపి ముందుకు తీసుకొచ్చిన ఘనత కేసిఆర్ ది అని, అలాంటి కెసిఆర్ ని బధనాలు చేస్తూ ఆయనపై బురదజల్లే ప్రయత్నం లో భాగమే ఇదని అన్నారు. 50 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమి చేయలేక, సంక్షేమ పథకాలు అమలు చేయని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అనీ ఆయన మండిపడ్డారు. ఆనాడు సిబిఐ, ఈడీ లతో ఏమీ కాదన్న రేవంత్ రెడ్డి నేడు సిబిఐ కి కేసు ఎలా అప్పగించారో తెలపాలన్నారు. తెలంగాణను సాధించుకున్నాక రాష్ట్రంలోని ప్రతి గ్రామము గల్లి గల్లి కి నీళ్ళిచ్చిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు. ప్రజలు ఎప్పుడు కేసీఆర్ వెంబడే ఉంటారని మేమందరం కేసీఆర్ కు అండగా ఉంటామని, కెసిఆర్ పై ఈగ వాలినా తెలంగాణ ప్రజలు సహించబోరని అన్నారు. విషయ పరిజ్ఞానం లేకుండా ఒకే వేదికపై ఇద్దరు మంత్రులు కాలేశ్వరం ప్రాజెక్టు పై వేరే వేరే లెక్కలు చెప్పారని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు వ్యయం మొత్తం లక్ష కోట్లు లేకుంటే లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని అన్నారు. జాతీయ పార్టీలతో గ్రామాలు అభివృద్ధి చెందవని, ఇకనైనా ప్రజలు గ్రహించి ఎప్పుడు కూడా జాతీయ పార్టీలను నమ్మరాదని అన్నారు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వం అనీ ,తెలంగాణ ప్రజలు మళ్లీ ఆనందంగా ఉండే



రోజులు వస్తాయి అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ దారేపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టల మురళి, కౌన్సిలర్లు దేవా, నందకిషోర్, సతీష్,లత , చైతన్య, యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి గిరి యాదవ్, మతీన్,కొండల్, ఇతర బారాస నాయకులు పాల్గొన్నారు.

# గంగాపూర్ కు రూ.42 లక్షల మూడ నిధులు కేటాయించిన ప్రజా ప్రభుత్వం

లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయంలో నూతన షెడ్ ప్రారంభం

గంగాపూర్ అభివృద్ధే నా లక్ష్యం ఎమ్మెల్యే

రూ.81 లక్షల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల/ మిడ్జిల్ సెప్టెంబర్ 2(లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గంగాపూర్ గ్రామంలో నూతనంగా వేసిన సిసి రోడ్లను, అండర్ డ్రైనేజ్ వ్యవస్థను మంగళవారం ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద నూతన షెడ్ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ గంగాపూర్ గ్రామపంచాయతీలో దాదాపు రూ.81 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని తెలిపారు.గత ప్రభుత్వంలో గంగాపూర్ గ్రామానికి మూడ నిధులను రాకుండా అడ్డుపడిన వారిని ప్రజలు మరచిపోలేరని విమర్శించారు.ప్రజా ప్రభుత్వంలో గంగాపూర్ గ్రామానికి మాత్రమే రూ.42 లక్షల మూడ నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని స్పష్టం చేశారు.అభివృద్ధి పనులతో పాటు గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి కూడా కృషి చేస్తామని తెలిపారు.గంగాపూర్ ప్రజలకు సమగ్ర అభివృద్ధి అందించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆశీస్సులు జడ్చర్ల నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జన ప్రాంతం వల్లభ రావు చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).వినాయక నిమజ్జన ప్రాంతం వల్లభరావు చెరువును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తో కలిసి పరిశీలించారుజిల్లాలో రానున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి పోలీసు యంత్రాంగం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ప్రవార్ వెల్లడించారు. నిమజ్జన ప్రాంతానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్,భారీ కేడింగ్, క్రేన్లు,తాగునీరు, పారిశుధ్యం,విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్ల పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.నిమజ్జన ప్రాంతాలలో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటుతో పాటు ఏవైన అనుకోని సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే స్పందించడానికి అందుబాటులో గజ ఈతగాళ్ళు ను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారునిమజ్జన ప్రాంతాలలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపడతామన్నారు.అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు



# అపోహలు వీడి నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలి...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజలు అపోహలు వీడి నేత్ర,అవయవ దానాలకు ముందుకు రావాలని జనహిత సేవాసమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ పిలుపునిచ్చారు.హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐ బ్యాంకు నిర్వహించిన నేత్ర అవయవ దానం 40వ వార్షికోత్సవ కార్యక్రమంలో నేత్ర అవయవ దానం కొరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా 6 నేత్ర,అవయవ దాన కార్యక్రమాలు నిర్వహించిన జనహిత సేవా సమితి సేవలని అభినందిస్తు తెలంగాణ నేత్ర అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,సదశయా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి శ్రవణ్ కుమార్,జనహిత సభ్యులు బియ్యాల అంజయ్యను శాలువాతో సత్కరించి అభినందన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతు నేత్ర అవయవ దానం కోసం ముందుకు వస్తున్న దాతలకు,అవగాహన కల్పిస్తున్న జనహిత సభ్యులకు నేత్రదాతల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వెంకటగిరి హిల్స్‌లో ఘనంగా వినాయక ఉత్సవాలు

**–పాల్గొన్న రమేష్ యాదవ్, పటేల్ కృష్ణ, నర్సింగ్, విజయలక్ష్మి, వాసుకి**



జూబ్లీహిల్స్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలోని వెంకటగిరి హిల్స్‌లో వినాయక చవితి ఉత్సవాలు విశేష వైభవంగా భక్తి శ్రద్ధలతో జరిపారు. గణనాథుని ప్రతిష్టాపన సందర్భంగా ప్రాంతమంతా పవిత్ర వాతావరణం అలుముకుంది. గణనాథుని అలంకరణ, పూల తోరణాలు, వెలుగుల కాంతులతో ప్రాంతం ఒక పుణ్య క్షేత్రంలా మారి పోయింది. ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాజకీయ జేఏసీ శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్, బండారి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, బండారి విజయలక్ష్మి, వాసుకి గణనాథుని ఆశీస్సులు అందుకుని, భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. సమాజంలో ఐక్యత, సత్సంకల్పం, అభివృద్ధి కోసం గణనాథుని ప్రార్థించారు. గణపయ్య సేవలో పాలుపంచుకున్నారు.పగడాల సాయి ఆధ్వర్యంలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు. హారతులు, మంగళ వాద్యాలు, నాదస్వరాలు, భజనలతో వాతావరణం భక్తిరసమయంగా మారింది. పిల్లల నుండి పెద్దల వరకు గణనాథుని స్తోత్రాలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సవాన్ని మరింత ప్రాభవవంతంగా తీర్చిదిద్దారు. అన్నదానంతో ఉత్సవం ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పంచింది. ఉత్సాహమంతా గణపతి బోప్పా మోరియా నినాదాలతో మారుమోగింది భక్తుల హారతులు, అన్నదానం వలన వెంకటగిరి హిల్స్ భక్తి శ్రద్ధలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో విశాల్, లోకేష్, నితీష్, భార్గవ్ ప్రసాద్, చింటూ, దేవాన్ష్, ఆంటోనీ, లక్ష్మీ, బండారు సాయి కిరణ్ తదితరులు నిర్వాహణలో కీలక పాత్ర పోషించి ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## కవితను సస్పెండ్ చేయడంతో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజీనామా



మిడ్జిల్ సెప్టెంబర్ 2(లోకల్ గైడ్): ఎమ్మెల్సీ కవితను బి ఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినందుకు మంగళవారం మిడ్జిల్ మండల పరిధిలోని వాద్యాల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు బిర్లా ఎల్లయ్య యాదవ్ బిఅర్ఎస్ పార్టీ కి వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు . బిఅర్ఎస్ పార్టీ నుండి కవితక్క ని సస్పెండ్ చేయడం చాలా బాధాకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు ఇప్పుటివరకు సహకరించిన జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి కి మరియు నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. టిఆర్ఎస్ పార్టీ ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు పార్టీకి రాజీనామా చెయటం బాధాకరంగా ఉందని నా వ్యక్తిగత కారణాల వల్ల పార్టీకి సమయం కేటాయించడం లేనందున పార్టీకి రాజీనామా చేస్తున్నాట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

## దుర్గా నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): తెలంగాణ ప్రజలకు కాలేశ్వరం ప్రాజెక్టు వరప్రదాయని అని, ఆ ప్రాజెక్టు నిర్మాణంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు లను కాంగ్రెస్ ప్రభుత్వం దోషులుగా చూపిస్తుందని బీఆర్ఎస్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, బి ఆర్ ఎస్ నాయకులు రాఘవేంద్ర యాదవ్ లు



కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని సిబిఐ కేసులో ఇరికించేందుకు ప్రయత్నించడం కుట్రపూరితమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కుట్రలను వ్యతిరేకిస్తూ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి ఈ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బి ఆర్ ఎస్ నాయకులు దుర్గా నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి బి ఆర్ ఎస్ నాయకులు నోముల రాము యాదవ్. మంచర్ల చిరంజీవి. అరుణ్ ముదిరాజ్. బండ రాజేష్ యాదవ్.ఎడ్లకాడి సూర్యం ఈర్లపల్లి ప్రవీణ్ , మధు చారి. సరికొండ దుర్గేష్ , గాజుల నరేష్ యాదవ్.ఈశ్వర్ , జె.సునీల్ , జగన్ , చంద్రశేఖర్ రెడ్డి , లక్ష్మీ అక్క , సరితా మహేష్ , భూదేవి , అరుణ రెడ్డి , పద్మమ్మ , పుష్పమ్మ , సుగుణమ్మ , వెంకటరమణ , భాస్కర్ , వినోద్ గౌడ్ , బిఆర్ఎస్వి శేఖర్ , కాంతు శ్రీకాంత్. వెంకటేష్ , ఓ.పి.రాఘవేందర్ , మహేష్ , ప్రశాంత్ , కుమార్ , అశోక్ , రాజు , శ్రీకాంత్, పోతరాజు రమేష్ , అశోక్ కుమార్ , నరసింహ, మల్లేష్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### -మండల వ్యాప్త సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ(ఎం)డిమాండ్




నార్కట్ పల్లి, సెప్టెంబర్ 2 ( లోకల్ గైడ్)::మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న స్థానిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రోజున తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ వెంకటేశ్వరరావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, సీనియర్ నాయకులు చెరుకు పెద్దులు మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున గ్రామాలలో రోడ్లు మొత్తం బురదమయంగా మారింది ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మురికి కాలువలు పూర్తి చేయాలి, నార్కట్ పల్లి నుండి మాంద్రకి వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా మారింది వెంటనే ఆ రోడ్డును పూర్తి చేయాలి, ఔరవాని, బి వెల్లంల లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలి, ఇండ్లుని లేని పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలి, ఇందిరమ్మ ఇండ్లు పార్టీలకు అతీతంగా పంపిణీ చేయాలి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు ఇస్తున్నారు అరులైన పేదలకు పెన్షన్లు అందించాలి నార్కట్ పల్లి పట్టణంలో రోడ్లు పూర్తి చేయాలి, ఎల్లారెడ్డిగూడెం లో అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ ను వెంటనే పూర్తి చేయాలి. మండలంలో ఉన్న అన్ని లింకు రోడ్లను తొందరగా పూర్తి చేయాలి, రైతులకు సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మహిళకు రూ.2500 ఆర్థిక సహాయం హామీని వెంటనే అమలు చేయాలని గుర్తు చేశారు.మండల వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య,దండు రవి, కల్లూరి కంట్ల మహేశ్వర్,కట్ట రామచంద్రం, బుల్లెద్దు సైదులు,సోమనబోయిన సైదులు, అర్థం శ్రీనివాస్, మహమ్మద్ అలీ, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, శ్రీను,గోపాల్ రామలింగయ్య,ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలు

### డీఈవో రమేష్ కుమార్,



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న కళాఉత్సవ్‌లో భాగంగా మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని నేషనల్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలను మంగళవారం డీఈవో రమేష్ కుమార్ సందర్శించి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. పోటీల్లో శాస్త్రీయ, సంప్రదాయ, జానపద పాటల పోటీలు, శాస్త్రీయ, జానపద, నృత్య పోటీలు ఉత్సాహంగా 12 రకాల పోటీలు జరిగాయి. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన తొమ్మిదో తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో రమేష్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో కళాత్మక నైపుణ్యాలను వెలికితీసే మంచి వేదిక కళా ఉత్సవ్ అని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వాయిద్య పోటీలు, ఏకపాత్రాభినయం, బొమ్మల తయారీ పోటీలు, చిత్రలేఖనం పోటీలు ఉంటాయన్నారు.సెప్టెంబర్ 10వ తేదీ నుండి స్పష్టస్థాయిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలో జిల్లా విద్యార్థులు పాల్గొంటారని డిఈవో తెలిపారు.విద్యార్థులను తయారుచేసిన ఉపాధ్యాయులను, అందుకు సహకరిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు ఈ సమావేశంలో సూపరిండెంట్ సుజాత, ఇన్చార్జి ఏఎంఓ కిరణ్ కుమార్, నాగర్ కర్నూల్ మండల విద్యాశాఖాధికారి భాస్కర్ రెడ్డి, జి.సి.డి.ఓ శోభారాణి, నేషనల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. రవి హాజరు కాగా న్యాయనిర్ణేతలుగా ఎస్. సురేష్ బాబు, నారోజు మోహన్, చాంద్ పాషా, జి. మురళీధర్ రావు వ్యవహరించారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడిన వారి వివరాలను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## బీడు భూముల్లో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్

**– 6 గ్యారంటీలు 420 హామీలు అమలు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం**

**– రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతాం**

**నవాబ్ పేట్ మండల బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతామొల్ల దయాకర్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్: చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంతముల్ల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో... ధర్నా, నిరసనలు కార్యక్రమాలు నిర్వహించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలు ఆరోపించింది కాళేశ్వరం ప్రాజెక్టును బీడు భూమిలో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని ప్రశంసించారు.నిరసనలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారుకాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారుప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని కథలు సృష్టించి, కమిషన్ల పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందనికాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ ది అని కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పియు ఘోష్ కమిషన్ కాదు పీసీసీ కమిషన్ అని ఎద్దేవా చేశారువ్యవసాయాన్ని దండగ అన్న స్థితి నుంచి పండగగా మార్చింది కేసీఆర్ పాలనకేసీఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుందిప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని పరిస్థితి తీసుకొచ్చిందనిఒక్క యూరియా బస్తా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందనిరైతులకు వెంటనే సరిపడా యూరియా సరఫర చేయాలని డిమాండ్ చేశారుఅలాగే రైతు భరోసా, బోనస్, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం కార్యదర్శి నవాబుపేట్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య సలహాదారులు ఎం విజయ్ కుమార్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత కుమార్ పురుషోత్తం ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేష్ రెడ్డి ఉపాధ్యక్షులు అప్సర్ ఖాన్ అధికార ప్రతినిధి కర్చర్ల సుధాకర్ దాస్ గౌడ్ మాణిక్య రెడ్డి జగన్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు కావలి రాజు సంతోష్ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ యూత్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి,సీనియర్ నాయకులు మల్లారెడ్డి జామచంద్రన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వక కలిసిన వెంకటేష్ ముదిరాజ్



కొత్తూరు.లోకల్ గైడ్ :హైదరాబాద్ మత్స్య శాఖ కమిష్నర్ వి శ్రీనివాస్ మత్స్య శాఖ అడిషనల్ డైరెక్టర్ గా మరియు శ్రీ లక్ష్మినారాయణ జాయింట్ డైరెక్టర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసిన చినంగి వెంకటేశం ముదిరాజ్ ఈ కార్యక్రమంలో శ్రీ చినంగి వెంకటేశం ముదిరాజ్చైర్మెన్ నేషనల్ పెడరెషన్ ఆప్ ఫిషర్స్ కో ఆపరేటివ్ వెల్పేర్ కమిటి ఇండియా గుంటి శంకర్ ముదిరాజ్, చినంగి మల్లేష్ ముదిరాజ్ యువరాజ్ , తలారి భిక్షపతి ముదిరాజ్, నీరటి మహేష్ ముదిరాజ్,రాజు ముదిరాజ్ ,శ్రీశైలం ముదిరాజ్ మరియు గుండు సురేష్ పాల్గొన్నారు.

## కాలేశ్వరం అనే వ్యవస్థను ఖాతం చేసేందుకు కాంగ్రెస్ అవస్థ పడుతుంది

### చింత ప్రభాకర్ గారు ఎమ్మెల్యే సంగారెడ్డి



:సంగారెడ్డి లోకల్ గైడ్ :సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ వరప్రదాయాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారానికి నిరసనగా సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద నల్ల కండు వాలు ధరించి రాస్తా రోకో, నిరసన ధర్నా. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు రేవంత్ రెడ్డి డౌన్ డౌన్,ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం,దొంగల రాజ్యం దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేశారు పోలీసులు నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ శ్రేణులను, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని అదుపులోకి తీసుకున్నారు.ధర్నాను భగ్నం చేశారు.ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది కేసీఆర్ దృష్టి మళ్లించాలని కాంగ్రెస్ కుట్ర చేస్తుంది.తెలంగాణ నుంచి కేసీఆర్ దృష్టి మళ్లించడం రేవంత్ తరం కాదు కాళేశ్వరం ప్రాజెక్టు లో కుంగ్గిన రెండు పిల్లర్ లను బాగు చేస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని కుట్రతో ప్రాజెక్టును బాగుచేయడం లేదు చంద్రబాబు కు గురుదక్షణ చెల్లించు కోవడానికి ..కాళేశ్వరం మూత పడాలని.. నీళ్లు అన్ని బానక చర్లకు వెళ్లాలని రేవంత్ కుట్ర చేస్తున్నాడు ప్రపంచంలోనే అతిపెద్ద కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ఓర్వలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు, తప్పుడు ప్రచారం చేస్తుందిలకాలేశ్వరం అనే వ్యవస్థను ఖాతం చేసేందుకు కాంగ్రెస్ అవస్థ పడు తుంది కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు.ఎవ్వరు సంతోషంగా లేరు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు మానుకొని పాలన మీద దృష్టి పెట్టాలి ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ టి ఎన్ జి ఓ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, సీనియర్ నాయకులు హకీమ్, డా.శ్రీహరి, మందుల వరలక్ష్మి, చింత సాయినాథ్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ఘనంగా దివంగత వైఎస్ఆర్ వర్ధంతి...



మిడ్జిల్ సెప్టెంబర్ 2(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం దివంగత మహానేత వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి తన హయాంలో రాష్ట్రాభివృద్ధికి, ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సాయిలు, మల్లికార్జున్ రెడ్డి, నరసింహులు గుప్తా, గుడ్ల బాలయ్య, శంకర్ నాయక్, ఎండి జహీర్, ఎండి ఉస్మాన్, కోట్ల పర్వతాలు, ఆజాం, మాజీ ఎంపీటీసీ శివప్రసాద్, శ్రీను నాయక్, నాను నాయక్, వెంకటేష్ గౌడ్, మల్లయ్య, వెంకటయ్య, చంద్రమౌళి, లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డుల ప్రొసీడింగ్స్ పంపిణీ



మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 2 (లోకల్ గైడ్)(నవాబుపేట్ )నూతన రేషన్ కార్డుల ప్రొసీడింగ్స్ ను మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోనూ,మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హరలింగం,మైసమ్మ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,ఏఎంసి డైరెక్టర్లు,నాయకులు భూపాల్ రెడ్డి,మహేక్,కోట్ల రాజేష్,ఖాజా,రమేష్ గౌడ్,రవీందర్ రెడ్డి,నర్సింలు,శంకర్ నాయక్,యువత అధ్యక్షులు నీలకంఠ,సత్యం,నర్సింలు,రాము,గోపాల్ నాయక్,బాల్ రాజ్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీటిసి భర్తను పరామర్శించిన మాజీమంత్రి లక్ష్మారెడ్డి



మిడ్జిల్ సెప్టెంబర్ 2(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల మాజీ జెడ్పీటిసి చెన్నారం శశిరేఖ భర్త బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చెన్నారం బాలు గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో గాయపడి మహబూబ్ నగర్ ఎస్ వి ఎస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు మంగళవారం మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా.సి.లక్ష్మారెడ్డి పరామర్శించారు అధైర్య పడవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లకు సూచించారు

## రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ కు శుభాకాంక్షలు తెలిపిన వెంకటేష్ ముదిరాజ్



కొత్తూరు.లోకల్ గైడ్ : రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, హైదరాబాద్ మత్స్య శాఖ కమిషనర్ వి శ్రీనివాస్ , మత్స్య శాఖ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మినారాయణ లకు ముదిరాజ్ సంఘం నాయకులు చిన్నంగి వెంకటేష్ ముదిరాజ్ శాలువాతో పుష్పగుచ్ఛని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈమెకు మంగళవారం నగరంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ నేషనల్ పెడరెషన్ ఆప్ ఫిషర్స్ కో ఆపరేటివ్ వెల్పేర్ కమిటి సభ్యులు గుంటి శంకర్ ముదిరాజ్, చినంగి మల్లేష్ ముదిరాజ్ యువరాజ్ , తలారి భిక్షపతి ముదిరాజ్, నీరటి మహేష్ ముదిరాజ్,రాజు ముదిరాజ్ ,శ్రీశైలం ముదిరాజ్ గుండు సురేష్ లు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులతో అన్నదానం



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి లోకల్ గైడ్ :జవహర్‌నగర్ కాలనీలో వినాయక విగ్రహం వద్ద మంగళవారం భక్తి శ్రద్ధలతో పూజలు జరిగాయి. గల్లీ గల్లీ మార్మోగిన జయజయధ్వానాలతో గణనాథుని సేవకులు విఘ్నేశ్వరుడిని ఆరాధించారు. మహిళలు, పిల్లలు, యువత కలిసి పాల్గొనడంతో ప్రాంతం పండుగ సందడితో కిక్కిరిసిపోయింది.ఈ వేడుకలో భాగంగా త్రిముఖ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. మాజీ కౌన్సిలర్, సంఘ అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్ పర్యవేక్షణలో సుమారు రెండువేల మందికి పైగా భక్తులకు మహాప్రసాదం వడ్డించారు. “ప్రతి ఏడాది ఇదే విధంగా వినాయక ఉత్సవాలను విశేషంగా నిర్వహిస్తున్నాం. భక్తుల విశ్వాసం మాకు తోడ్పాటుగా నిలుస్తోంది” అని ఆయన అన్నారు.కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ ప్రధాన అతిథిగా హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు పటాన్‌చెరువు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కాంగ్రెస్ నేత రెడ్డి రఘునాథ్ రెడ్డి, హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ పాల్గొని గణనాథుని ఆశీస్సులు కోరుకున్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ సహకారంతో బుధ కుర్దు గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.వెంబడి అంజయ్య 55వేలు,పోతురాజుల రాజన్న 60వేలు,ప్రమీల13వేలు,బి శివాని 23వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి,మండల మాజీ వైస్ ఎంపిపి వెంబడి రాణి,సీనియర్ నాయకులు వెంబడి సత్తయ్య,పురం శెట్టి రాజేశం,తిప్పని సుందరయ్య,రంగయ్య,గుంపుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో గ్లోబల్ మున్నూరు కాపు మహాసభలో

### -పాల్గొన్న..మిర్యాల రాఘవరావు

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలతో పేరు పొందిన మిర్యాల రాఘవరావు అమెరికా పర్యటనలో భాగంగా వర్జినియాలో జరిగిన గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభకు చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. ఈ సభలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, పల్లం రాజు, ఆస్కార్ అవార్డు గ్రహీత రచయిత చంద్రబోస్, సినీ యాక్టర్ గంగవ్వ, ప్రఖ్యాత మెజీషియన్ సామల వేణు, తెలంగాణ మున్నూరు కాపు అధ్యక్షులు కొండ దేవయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సావనీరును ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కూచిపూడి, జానపద గేయాలు, ప్రసంగాలతో సభ వైభవంగా జరిగింది. సుమారు వెయ్యి మంది పైగా హాజరై సభను విజయవంతం చేశారు. నిర్వాహకులు అధ్యక్షుడు వెంకట్ పెద్ది, కన్వీనర్ రజనీకాంత్, ప్రసాద్ తదితరులు అంగరంగ వైభవంగా ఈ సభను నిర్వహించారు

## అక్టోబర్ 26న

## ఉచిత సామూహిక వివాహ మహోత్సవాలు..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో అక్టోబర్ 26న ఉచిత సామూహిక వివాహ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.వివాహం కొరకు ముందుగా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పూర్తి సమాచారం కొరకు ప్రకటనలోని ఫ్లెక్సీలు తెలుపబడిన సెల్ నంబర్లలో వివరాలు తెలుసుకోవాలని కోరారు.రిజిస్ట్రేషన్ ల కోసం అక్టోబర్1వరకు అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.బెల్లంపల్లి నియోజకవర్గంలోని పట్టణ యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో

## పర్యటించిన బిజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ : లోకల్ గైడ్ :లక్ష్మణచందా మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. తీర్పెల్లి వాగు బ్రిడ్జి, చామన్ పల్లి వాగు బ్రిడ్జిలను పరిశీలించారు. వరద ఉధృతి వల్ల వాగుపై నుండి నీరు రావడంతో రాకపోకలకు, చుట్టుపక్కల పొలాలు ముంపుకు



గురవుతున్నాయని తెలపడంతో అధికారులను ఆదేశించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పంట నష్ట పరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, ముత్యం రెడ్డి, భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులు అద్వాల రమేష్, శ్రీధర్ రెడ్డి, సురేష్, లక్ష్మణ్, వెంకట్ రెడ్డి తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు అధికారులు పాల్గొన్నారు

## బీడు భూములకు సాగునీళ్లు ఇవ్వడం నేరమా

### కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దిక్కుమాలిన రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారుమర్పల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి

( లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి)మర్పల్లి మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఒక్క ఫోన్ కాల్తో ఇంతో మంది హాజరై తెలంగాణకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు తెలంగాణ బీడు భూములకు సాగునీళ్ళు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటని మర్పల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ కేసు వేయడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసనలు తెలిపిన అనంతరం మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఘోష్ కమిటీ నివేదికను పక్కనపెట్టి, కేవలం కేసీఆర్ ను బదునాం చేయాలనే ఉద్దేశంతో, దిక్కుమాలిన, కుట్రపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన తెలంగాణ ప్రాంతం కేసీఆర్ పాలనలోనే ప్రగతి వైపు నడిచిందని చెప్పారు. పల్లె ప్రజలకు తాగునీలు ఇవ్వడం తప్పా? బీడు భూములకు సాగునీలనివ్వడం నేరమా? రైతులకు రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను అందించడం మోసమా ? అని ప్రశ్నించారు. దేశంలోని ఎక్కడలేని విధంగా రైతు సంక్షేమం కోసం, రైతు బాగు కోసం నిరంతరం శ్రమించి కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల వంటి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన గొప్ప నేత, తెలంగాణ అపర భగీరథుడు కెసిఆర్ అనే విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీని కాదని, రాజకీయ సిబిఐకి అప్పగించడం దేనికి నిదర్శనమో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి చేయించిన కమిటీ పైనే వాళ్లకు నమ్మకం లేదని, నివేదికలో ఎలాంటి అక్రమాలు జరగలేదని విషయం తెలిపోవడంతో ఏం చేయాలో తోచక సిబిఐ కి అప్పగించారని, ఈ తరహా చర్యలు తెలంగాణ రైతంగాన్ని అవమానపరచడమేనని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలకు కనీస అవగాహన లేదని, బ్యారేజీలు, కాలువలు, ఆయకట్టు, రిజర్వాయర్లు, తూములు, ఎత్తిపోత, టీఎంసీలు, క్యూసెక్కులు, వరద జలాలు, నిఖర జలాలు, మిగులు జలాలు, నదులపై తెలంగాణ హక్కు వంటి అంశాల పైన కాంగ్రెస్ నేతలకు కనీస జ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయ తత్వంలను తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారని, సరైన సమయంలో సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు. నెల రోజుల నుంచి తెలంగాణ రైతులు ఎరువుల కోసం హరిగోస పడుతున్న కనీస చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ చూపని రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఆలోచన చేస్తారా? అనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి బిఆర్ఎస్ పార్టీ మండల శ్రీకాంత్ రెడ్డి మాజీ జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమీషన్ల కోసమే ఎమ్మెల్సీ కవిత రోడ్డెక్కింది..

### కమీషన్లు బయటపడతాయనే బీఆర్ఎస్ ధర్నా చేస్తోంది

### కాళేశ్వరం అవినీతి కుటుంబ పంచాయితీగా మారింది

### సీబీఐ పై బీఆర్ఎస్ నేతల తీరును ప్రజానీకం గమనిస్తోంది

### ధర్నాలు చేయడం కాదు క్లీన్ చిట్ కోసం మోదీ వద్ద పైరవీలు చేసుకోండి

### బీఆర్ఎస్ నేతలతీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫైర్



జడ్చర్ల/ మిడ్జిల్ సెప్టెంబర్ 2(లోకల్ గైడ్): తనకు రావాల్సిన కమీషన్లు రాలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రోడ్డు ఎక్కుతుంటే, సీబీఐ ఎంక్వైరీ జరిగితే తమ నాయకుడు చేసిన తప్పులు బయటపడతాయని బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం అవినీతి పంచాయితీ ఇప్పుడు బీఆర్ఎస్ నేతల ఇంటి పంచాయితీగా మారిందని ఎద్దేవా చేసారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక టీఎంసీ సామర్థ్యం పెంచే పేరుతో ఉన్న నిధులన్నీ అక్కడికే తరలించేసారని, ఇది తప్పని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు అప్పుడే ధర్నా చేసి ఉంటే 32 వేల కోట్లతోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి ఉండేదని చెప్పారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అనిరుధ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై జస్టిస్ ఘోష్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించారని ప్రస్తావించారు. అయితే జరిగిన అవినీతిని నిగ్గు తేల్చాలని సీబీఐ విచారణకు ఆదేశిస్తే తమ కమీషన్ల భాగోతం బయటపడుతుందని బీఆర్ఎస్ నేతలు సీబీఐ విచారణ వద్దంటూ ఎమ్మార్వో కార్యాలయాల ముందు ధర్నా చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఈ విషయాలను గురించి బాగా ఆలోచిస్తున్నారని చెప్పారు. కమీషన్ల కోసమే మేము ధర్నా చేస్తామనే రీతిలో బీఆర్ఎస్ నేతల తీరు ఉందని దుయ్యబట్టారు. ఈ కమీషన్ల కోసమే ఎమ్మెల్సీ కవిత ఈరోజున రోడ్డు మీదికి వచ్చిందని వ్యాఖ్యానించారు. కమీషన్లలో కవిత కు కూడా వాటాలివ్వాలని కూడా మీరు ధర్నాలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు.



ఇంటిలో ఆస్తి పంపకాలు సరిగా జరగకపోతే ఇంట్లోనే కొట్లాడుకుంటారని, అప్పటికీ వాటాలు సరిగా తేలకపోతే ఆ తర్వాత రోడ్డు మీదకు వస్తారని ప్రస్తుతం బీఆర్ఎస్ లో అలాంటి పరిస్థితే ఉందని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం అవినీతిలో కవితకు కూడా వాటా వచ్చి ఉంటే ఆమె బయటకు వచ్చి ఉండేది కాదని పేర్కొన్నారు. కాళేశ్వరంలో ఖచ్చితంగా తప్పు జరిందన్నారు. ఉమ్మడి పాలమూరు మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆరోజు పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ కు కాకుండా, కాళేశ్వరం కి ఒక టీఎంసీ పెంచారనీ, అప్పుడు మీరు ఎందుకు ధర్నా చేయలేదని ప్రశ్నించారు. ఆరోజున ధర్నా చేసి ఉంటే కాళేశ్వరానికి ఒక టీఎంసీ పెంచకుండా పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ కు కేవలం 32 వేల కోట్ల నిధులు ఇచ్చి ఉంటే ఈరోజు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయ్యేదనీ అభిప్రాయపడ్డారు. ఉదండాపూర్ బాధితులంతా రోడ్డు మీదకు వచ్చారని అప్పుడు ధర్నా ఎందుకు చేయలేదని నిలదీసారు. ఉదండాపూర్ నిర్వాసితులు ముఖ్యమంత్రిని కలవాలని వెళ్తుంటే వారిని అరెస్ట్ చేసారని అప్పుడు ఎందుకు ధర్నా చేయలేదని ఇప్పుడు కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ పెట్టారని ధర్నా చేయడం సిగ్గు చేటని అనిరుధ్ రెడ్డి దుయ్యబట్టారు. సీబీఐ అనేది దేశంలోనే ప్రతిష్టాత్మకమైన దర్యాప్తు సంస్థ అని వారు విచారణ చేసి అవినీతి జరగకుంటే, అవినీతి జరగలేదని నివేదిక ఇస్తారని, అప్పుడు మేము తప్పు చేయలేదని బీఆర్ఎస్ నేతలు ప్రజల వద్దకు వెళ్లవచ్చునని చెప్పారు. కానీ కాళేశ్వరంలో అవినీతి జరిగింది కాబట్టే సీబీఐ విచారణే వద్దని వారు ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో ఉన్న ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను పట్టుకొని మోదీ వద్దకు వెళ్లి తమకు క్లీన్ చిట్ కోసం పైరవీలు చేసుకోండి తప్ప ఇలా రోడ్ల మీదికి వచ్చి కూర్చోవద్దని అనిరుధ్ రెడ్డి హితవు చెప్పారు. కాగా ఉమ్మడి రాష్ట్రం విడిపోయినా కూడా దివంగతనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను, ఆయన ప్రవేశ పెట్టిన పథకాలను ఇప్పటికీ ఇరు రాష్ట్రాల ప్రజలు గుర్తుంచుకున్నారని కితాబిచ్చారు. వైయస్సార్ కు ఆయన ఘన నివాళులు అర్పించారు.

# విద్యా నాణ్యతను మెరుగుపరచాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.




గద్వాల, లోకల్ గైడ్ :పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పదవ తరగతి-2025 ఫలితాలలో రాష్ట్రంలో 32వ స్థానంలో నుండి 26వ స్థానానికి చేరుకుని 10.36శాతం వృద్ధితో మంచి ఫలితాలు సాధించిందని తెలిపారు.ఈ విజయానికి



తోడ్పడిన అధికారులు,ఉపాధ్యాయులను అభినందిస్తూ, ఈసారి మరింత నాణ్యమైన విద్య ను అందించేందుకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈనెల 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి చేతుల మీదుగా ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగాసన్మానం చేయనున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధిలో విద్య అత్యంత కీలకమని గుర్తుచేస్తూ, తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికలో విద్యార్థులకు నాణ్యమైన జ్ఞానం, నైపుణ్యాలను అందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత రెండు నెలల్లో 29 పాఠశాలల్లో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించగా, పదవ తరగతి విద్యార్థులు పాఠాలను పూర్తిగా అర్థం చేసుకోలేకపోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు బోధన విధానంలో మార్పు చేసి, విద్యార్థుల అవగాహన, విశ్లేషణ, ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. మండలాల వారీగా టిమ్ ఏర్పాటు చేసి, విద్యార్థుల విద్యా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారిస్తామని తెలిపారు. విద్యార్థుల ప్రగతికి హాజరు అత్యంత కీలకమని, ఉపాధ్యాయులు,విద్యార్థులందరు 100శాతం ఫేస్ రికగ్నిషన్ హాజరు విధానం పాటించాలన్నారు. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు, అంగన్వాడీ టీచర్లకు, వైద్య శాఖ సిబ్బందికి అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని శాఖల్లో ఫేస్ రికగ్నిషన్ హాజరు విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. డి.సి.పి.ఓ.తో ఫీల్డ్ విజిట్ నిర్వహించి పాఠశాలలకు గైర్హాజరు అయ్యే విద్యార్థిలను పాఠశాలలకు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి విద్యార్థికి యు డైస్ లో ఆధార్ నంబర్ నమోదు చేసి, అపార్ ఐడీ 100శాతం అప్డేట్ చేయాలన్నారు. విద్యా నైపుణ్యాలను మెరుగు పరచడానికి ప్రత్యేక తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఈ నెలలో గద్వాల్, ఐజా మండలాల్లో మోటివేషన్ స్పీకర్‌లను ఏర్పాటు చేసి, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంటే విద్యా వాలంటీర్లను నియమించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించి, విద్య ప్రాముఖ్యతను వివరించాలని, లేనిపక్షంలో ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థుల ఫలితాలు, హాజరు వందశాతం సాధించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో భోజనం వడ్డించే ముందు మెస్ కమిటీ సభ్యులు సంతకలు తీసుకోవాలని,అలాగే సభ్యుల జాబితాను వంటగదిలో ప్రదర్శించాలని ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో ఆహార నిల్వ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి నెలా పాఠశాలల హాజరు, బోధన నాణ్యత,విద్యార్థుల అభివృద్ధి పై సమగ్ర సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి నుషిత, బిసి సంక్షేమ అధికారి అక్బర్ పాషా, అన్ని మండలాల విద్యాధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఇటీవల గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,గనులు భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం సుందర శాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన నష్టపోయిన పంట పొలాలను మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డిసిపి ఎభాస్కర్,పలువురు జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు భారీ వర్షాలు,వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారని,గత సంవత్సరం కూడా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించినట్లు తెలిపారు.చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టులేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70శాతం అధికంగా పంట దిగుబడి సాధించారని,ఈ సంవత్సరం పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు.సుమారు 200ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదికలు రూపొందించి,ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు.దుగ్నేపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగూడెం,నారాయణపూర్ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు,సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తు అభివృద్ధి,సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల వరకు అమలు చేస్తుందని తెలిపారు.గ్రామంలో నీటి అవసరాలను తీర్చేందుకు బోర్ వెల్ లు,ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టనున్నట్లు తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచి ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తామని,వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.అనంతరం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటు అత్యవసర సేవలు అందించనున్నట్లు తెలిపారు.లోతట్టు,వరద ప్రభావితం ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించనున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,వర్షపు నీరు నిలువ ఉండకుండా అంతర్గత రహదారులు,మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో పాటు ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ముందుగా చెన్నూర్ పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడికి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా,సంతోషంగా ఉండాలని కోరుతు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499